





నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 1, ఆగస్టు, 2025





- కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు..
- కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత పెల్లుబుకుతున్నది..
- ఊరూరా గులాబీ జెండా ఎగరాలి..
- మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

# స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్) - స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తాటి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో కాంగ్రెస్ పాలన పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. పాలకులు మంచి వారుంటే ప్రకృతి సహకరిస్తుందని, కేసీఆర్ పదేళ్ల పాలనలో వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు కుంటలు నిండి తెలంగాణ నేల సస్యశ్యామలమైందన్నారు.నేడు వర్షాలు సమృద్ధిగా కురవడంలేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే ప్రకృతి కూడా సహకరిస్తుందని పేర్కొన్నారు.

2లో



# పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





- 8 నుంచి ఇంటర్ వరకు చదివే ఆడపిల్లలకు సైకిల్స్ పంపిణీలి
- 5 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- 470 కోట్లతో పాలేరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి చర్యలు
- కూసుమంచి జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి

5లో



# లాడ్జిలా .. అసాంఘిక అడ్డాలా..!

భద్రాచలం,సూర్య (మేజర్‌న్యూస్)- దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పట్టణంలోని కొన్ని లాడ్జిలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారిపోతున్నాయి. జూదం, వ్యభిచారం వంటి అనైతిక కార్యకాలాపాలు విచ్చలవిడిగా సాగుతున్నాయనే ప్రచారం జోరుగా సాగుతుంది. పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా కొన్ని ప్రైవేటు లాడ్జిలు ఉన్నాయి. పగలు రాత్రి అనే తేడా లేకుండ వారికి ఇష్టం వచ్చినట్లుగా ఎవరికి పడితే వారికి రూములు అద్దెకిచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. సాధారణ ప్రజలు వల్ల వచ్చే డబ్బులుకంటే వ్యభిచారం ద్వారా వచ్చే డబ్బులు మీదే ఎక్కువ ఆధారపడుతున్నాయి. జూదం నిర్వాహకులతో సైతం చేతులుకలిపి వారికి తలుపులు తెరచి పెడుతున్నారు. వారి నుంచి భారీగా వసూలు చేస్తూ పబ్బం గడుపుతున్నారు. పేకాటలో పొరుగు జిల్లాలకు చెందిన జూదరులు సైతం పాల్గొంటున్నారని తెలిసింది.

2లో

- నిత్యం జూదం, వ్యభిచార నిర్వహణ....
- పట్టణంలో విస్తరిస్తున్న చీకటి దందా
- నిఘా పెంచాలని పోలీసులను కోరుతున్నా ప్రజలు..
- ఓ ప్రేమ జంటను వేధింపుల గురిచేసిన వైనం..




2లో

## "నేటి దినపత్రిక సూర్య"ఎఫెక్ట్

- కుర్నవల్లి సొసైటీ 65 ఏండ్ల చరిత్రలో తొలిసారి
- రైతుల సొత్తు రికవరీకి స్పెషల్ ఆఫీసర్?
- రద్దయ్యే అవకాశమున్న సొసైటీ పాలకవర్గం?
- నేడు అధికారిక ప్రకటన వెలువడే అవకాశం





2లో

## కష్టపడి కోశారు..! కనిపించకుండా మాయమైపోయారు..!



## సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రణాళికలు



5లో

- ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి పొంగులేటి

# స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

ప్రతిపక్షాలు చెబితేనే ప్రాజెక్టుల గేట్లు తెరుస్తున్నారని, రైతు భరోసాను రెండుసార్లు ఎగ్గొట్టి, ఒక్కసారి వేసి సంబరాలు అంటే గతంలో కేసీఆర్ హయాంలో 11 సార్లు వేసినప్పుడు ఎన్నిసార్లు సంబరాలు చేసుకోవాలని ప్రశ్నించారు. రైతు చనిపోతే రూ.5 లక్షలు బీమా రూపంలో డబ్బులు వచ్చేవని, నేడు అవి ప్రస్తుత ప్రభుత్వం ఆపేసిందన్నారు. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చాయని రైతు బంధు వేస్తున్నారని, మళ్లీ సార్వత్రిక ఎన్నికల వరకు రైతు భరోసా వేయరని తెలిపారు. గతంలో 6 లక్షల 43 వేల రేషన్ కార్డులు ఇచ్చినా ఎప్పుడూ ఈ ప్రభుత్వం లాగా హంగామా చేయలేదన్నారు.నేడు ఎన్నికల కోసం రేషన్ కార్డులు అంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా నీటి కష్టాలు, కరెంట్ కష్టాలు తీర్చితే నేడు మరల ఈ ప్రభుత్వం పాత రోజులు తెచ్చిందన్నారు. మహిళలు ఖాళీ బిందెలతో రోడ్లు ఎక్కుతున్నారన్నారు. అధికారులు ప్రజల పక్షంగా పని చేయాలని, గతంలో అధికారులు ఎప్పుడు కూడా ప్రస్తుతం లాగా పాలక పక్షం మెప్పు కోసం పని చేయలేదన్నారు. కల్యాణలక్ష్మీతో పాటు ఇస్తామన్న తులం బంగారం, విద్యార్థినులకు ఇస్తామన్న స్కూటీల హామీని ఇంకా నెరవేర్చలేదని తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఘాటుగా విమర్శించారు. ఓడిపోతారనే భయంతోనే స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం వెనుకంజ వేసిందని, కోర్టు ఆదేశాలతో తప్పనిసరి పరిస్థితి వచ్చిందన్నారు.స్థానిక ఎన్నికల్లో ఊరూరా గులాబీ జెండా ఎగురాలని, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండి, బీఆర్ఎస్ పటిష్టత కోసం మరింత పాటుపడాలన్నారు. మహిళలకు రూ.2500 ఎప్పుడు ఇస్తారని, వడ్డీ లేని రుణాలు కూడా పూర్తి స్థాయిలో వేయలేదని తాటి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని మండల సమన్వయ కమిటీ వేసుకొని, గ్రామగ్రామాన పర్యటించి బీఆర్ఎస్ గెలుపునకు బాటలు వేయాలని అన్నారు.

# లాడ్జిలా .. అసాంఘిక అడ్డాలా ....!

మొదటి పేజీ తరువాయి

సెటిల్మెంట్లు, సివిల్ పంచాయతీల్లో సైతం కలుగజేసుకుంటున్నారు. పట్టణంలోని పోలీసులు అత్యాధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ.. పోలీసుల కళ్లు గప్పి సీసీ కెమెరాలు లేని ప్రదేశాల వెతికి మరీ తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.గడిచిన కొన్ని నెలలుగా ఈ సంఘటనలపై పోలీసులు దాడులు చేసి, కొంత మందిని అరెస్టు చేశారు.మరోవైపు కొంత మందిని ఇలా పట్టుకుని అలా వదిలేసిన ఘటనలు కూడా లేకపోలేదు.ఇవి నిర్వహించే లాడ్జిల నిర్వాహకులు తమకున్న పలుకుబడి, పరపతితో కొనసాగించగలుగుతున్నారని, అందుకే సంబంధిత యంత్రాంగం సీరియస్‌గా పట్టించుకోవడం లేదన్న వాదనలు బలముగా వినిపిస్తున్నాయి.

**రూ.1 లక్ష ఇవ్వకపోతే సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తాం**

భద్రాచలంలో శ్రీ రఘురామ రెసిడెన్సి (లాడ్జి) నిర్వాహకులు అడ్డగోలుగా సంపాదనే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.ఈ నేపథ్యంలో రహస్యంగా గదుల్లో ఉన్న వారిని సెల్ ఫోన్ ద్వారా వీడియోలు చిత్రీకరించి, ఓ ప్రేమ జంటను వేధింపులకు గురిచేస్తూ రూ,1 లక్ష డిమాండ్ చేసిన సంఘటన పట్టణంలో బుధవారం జరిగింది.డబ్బులు ఇవ్వకపోతే సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తామని బ్లాక్ మెయిల్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడంతో పాపం ఆ ప్రేమ జంట ఏం చేయాలో తెలియని పరిస్థితిలో భయపడి ఆ నిర్వాహకులకు రూ, 60 వేలు మూడు విడతల వారిగా ఇచ్చినట్ల తెలిసింది.అయినప్పటికీ ఆ ప్రేమ జంటను మరి కొంత డబ్బులు ఇవ్వాల్సిందిగా భయపెట్టడంతో బుధవారం భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాది మేరకు పట్టణంలో ఉన్న ఆ లాడ్జి నిర్వాహకుల పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. ఇకపోతే పట్టణంలో నిర్వహిస్తున్న ప్రైవేటులాడ్జిలపై పోలీసుల నిఘా లేకపోవడం వలనే లాడ్జి నిర్వాహకులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. గతంలో పోలీస్ శాఖ లాడ్జిలపై ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా నిఘ పెట్టేది. ప్రైవేటు లాడ్జీలు నిర్వహించే వారు పూర్తిస్థాయి రికార్డు మెయింటినెన్స్ చేసేవారు. ప్రస్తుతం తూతూ మంత్రముగా డబ్బులే లక్ష్యంగా ఎవరు, వచ్చినా అధిక సొమ్ము వసూలు చేసి రూములు ఇస్తున్నారని ఆరోపణలు బలముగా ఉన్నాయి.భద్రాచలం పట్టణంలో ప్రైవేటు లాడ్జిల నిర్వాహకులు సంబంధిత యంత్రాంగం ఆసాంఘిక కార్యకలాపాలనుపూర్తిగా భద్రాచలం లాంటి పుణ్యక్షేత్రంలో నిర్మూలించాలని ప్రజలు కోరుతున్నారు..

# కష్టపడి కోశారు..!

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** ఆ సార్ జన్మదినం పురస్కరించుకొని, 20వేల మొక్కలు నాటి రికార్డులో ఎక్కి రోజు గడవకుండానే ఆయన పరిధిలో ఉన్న, ఆయనకు సంబంధించిన విలువైన, అమూల్యమైన మొక్కలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకపోవడానికి యత్నించిన సంఘటన గంగబిషన్ బస్తిలో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధిలోని గంగబిషన్ బస్తి లో సంస్థకు సంబంధించిన వందలు ఎకరాల భూమిలో విలువ గలిగిన టేకు మొక్కల పెంపకాన్ని సింగరేణి యాజమాన్యం పెంచుతూ వస్తుంది. గురువారం గంగ బీషన్ బస్తి లో ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిమిత్తం ప్రజలకు ఏర్పాటుచేసిన ఖాళీ స్థలానికి ఆనుకొని ఉన్న సింగరేణి సంస్థకు సంబంధించిన భూముల్లో ఉన్న టేకు కలపను గుర్తుతెలియని వ్యక్తులు సాయంత్రం వేళల్లో ఎవరికి అనుమానం రాకుండా రంపం సహాయంతో సుభాష్ చంద్రబోస్ నగర్ బ్రిడ్జి మీదుగా ఉన్న దారి వెంబడి ద్విచక్ర వాహనాలపై వచ్చి మొక్కలను కోస్తూ డబల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాల్లో సాయంకాలం వేళ అటుగా వచ్చిన పాదచారులకు కంటపడడంతో కలప దుండగులు పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. నిరంతరం ఇలాంటి సంఘటనలు పదేపదే ఈ ప్రాంతంలో చేసుకుంటున్నాయని అధికారులకు విన్నవించుకున్న ఎటువంటి స్పందన లేదని అదేవిధంగా ఫారెస్ట్ అధికారులు కూడా స్పందించడం లేదంటూ స్థానికులు తెలుపుతున్నారు. అటవీ అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపవలసి ఉన్నా కానీ అధికారులు నిద్రవస్తా కారణం వలన అక్రమార్కులకు ఆసరాగా మారి విలువైన సంపదను కొల్లగొట్టే యత్నంలో కలపను చోరీ చేసే ప్రయత్నం చేస్తూ యాజమాన్యానికి నష్టం వాటిల్లేలా ప్రవర్తిస్తున్న వ్యక్తులపై సంస్థ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యంగా ఉంది. అక్రమార్కులకు విచ్చలవిడిగా ఇష్టరీతిలో విలువైన సంపదను దొంగతనంగా దొడ్డిదారిన ఎత్తుకుపోతున్న ఏం చేయాలని నిస్సహాయ స్థితిలో సింగరేణి యాజమాన్యం ఉండడాన్ని చుట్టుపక్కల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. యాజమాన్యంతో సహా ఫారెస్ట్ అధికారుల అలసత్వం ఇందుకు నిదర్శనంగా నిలుస్తుందని ఇప్పటికైనా అటు సింగరేణి ఇటు ఫారెస్ట్ అధికారుల సమన్వయం ఉంటేనే ఇటువంటి చర్యలకు పాల్పడానికి కూడా అక్రమార్కులకు ఎటువంటి అవకాశం కల్పించకుండా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని చుట్టుప్రక్కల ప్రజలు అదేవిధంగా సింగరేణి కార్మికులు కోరుతున్నారు.



**స్పందించిన ఫారెస్ట్ అధికారులు:**





ప్రైవేట్ వాహనాలు ఆటో రిక్షాలో తరలిస్తున్న దొంగ కలపలను పట్టుకుని, ఫారెస్ట్ ప్రభుత్వ వాహనాల్లోకి ఎక్కించి ఫారెస్ట్ రేంజ్ కార్యాల యానికి తరలించారు. వెంటనే స్పందించిన ఫారెస్ట్ అధికారుల చర్యలకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# "నేటి దినపత్రిక సూర్య"ఎఫెక్ట్

మొదటి పేజీ తరువాయి

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :** "కుర్నవల్లి" మండల కేంద్రం తరువాత 2136 ఎకరాల విస్తీర్ణం కలిగిన అతిపెద్ద గ్రామం అది.మండల కేంద్రం తరువాత బ్యాంకు సౌకర్యం కలిగిన గ్రామం అది.అధిక పాల ఉత్పత్తి కలిగిన గ్రామం కావటం వలన పాలవెల్లి అనే అనేక సార్లు ఎంతో గొప్పగా దినపత్రికల్లో,టీవీ ఛానెల్స్ లో ఆ గ్రామం గురించి గొప్పగా రాసిన చరిత్ర ఉంది.రోజూ చుట్టుప్రక్క గ్రామాల నుంచి వందల మంది విద్యార్థులు ప్రజలు ఆ గ్రామానికి వస్తుంటారు.వరుసగా ఏడుసార్లు ట్రిపుల్ ఐటీ సాధించిన ఘనత ఆ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ఉంది.చుట్టుప్రక్క గ్రామాలకు విద్యుత్ సౌకర్యం విద్యుత్ సరఫరా చేసే సబ్‌స్టేషన్ ఆ గ్రామంలో నెలకొంది.అదే "కుర్నవల్లి"గ్రామం.కానీ ఇంత గొప్ప చరిత్ర కలిగిన గ్రామం గత కొంతకాలంగా అక్రమార్కులకు నిలయంగా మారి,పేరు తలవాలి అంటే భయపడే స్థితికి దిగజారింది. ప్రాథమిక సహకార సంఘం దేశంలోని మూడు–అంచెల స్వల్పకాలిక సహకార రుణ వ్యవస్థ లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు దిగువ స్థాయిలో పనిచేస్తున్నాయి.వీటిలో దాదాపు 13 కోట్ల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలదే కీలక పాత్ర పోషిస్తున్నాయి.దేశంలోని అన్ని సంస్థలు అందిస్తున్న కేసీసీ రుణాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు వాటా 41శాతం(3.01 కోట్ల మంది రైతులు)గా ఉంది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ద్వారా కేసీసీ రుణాలు పొందుతున్న వారిలో 95 శాతం(2.95 కోట్ల మంది రైతులు)చిన్న మరియు సన్న కారు రైతులు ఉన్నారు.ఇటీవల కాలంలో జిల్లాలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పెద్ద ఎత్తున నిధుల స్కాం జరగటం చర్చనీయాంశంగా మారింది. వివరాలు:– మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల ప్రాథమిక సహకార సంఘానికి సుమారు 65 ఏళ్ల చరిత్ర ఉంది.65 ఏండ్ల చరిత్రలో ఎన్నడు కని,విని ఎరుగని రీతిలో ప్రస్తుత పాలకవర్గ సమయంలో అనేక అవినీతి ఆరోపణలు నిలయంగా కుర్నవల్లి సొసైటీ మారింది.ఈ క్రమంలో 2020 నుంచి "నేటి దినపత్రిక సూర్య"కుర్నవల్లి సొసైటీ లో జరిగిన,జరుగుతున్న అవినీతి,అక్రమాలను వెలికితీస్తూనే ఉన్నా,తమకున్న ఆర్థిక,అంగబలం కు తోడు నాటి ప్రభుత్వ పెద్దలు సహకారంతో మాటల చాటున మూటలతో మాయచేసారు అనే ఆరోపణలు ఉన్నాయి.అయినా "నేటి దినపత్రిక సూర్య"ఏనాడు వెనకడుగు వేయలేదు.ఎన్నో కుట్రలు,కుతంత్రాలు,దాడులు, ఆరోపణల నడుమ అవినీతిని వెలికి తీస్తుంటే దొంగే దొంగ దొంగ అనే సామెత మాదిరి అక్రమార్కులు విష ప్రచారమే ఆయుధంగా మార్చుకున్నారు.సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అనే మాటను నిజం చేస్తూ "నేటి దినపత్రిక సూర్య"కు కొంతమంది రైతన్నలతో పాటు పాలకవర్గంలోని కొంతమంది సభ్యులు తోడయ్యారు.సూర్య చేస్తున్న న్యాయపరమైన యుద్ధంలో ప్రకృతి అండగా నిలిచింది.రైతుల కష్టాన్ని కాజేసి నాసిరికంగా నిర్మించిన రైస్ మిల్ కుప్ప కూలింది.ఈ విషయం తెలుసుకున్న కర్షక మిత్రుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే విచారణ జరుపమని ఆదేశించారు.విచారించిన అధికారులు కోటి ఆరు లక్షలకు పైగా దుర్వినియోగమయాయని, చైర్మన్ సీఈఓ తో కలిసి ఏకపక్షం తీర్మానాలు చేస్తున్నారని రిపోర్ట్ ఇచ్చారు.ఈ రిపోర్టుతో పాలకవర్గం చైర్మన్ కి సహకరించిన సీఈఓ ని సస్పెండ్ చేశారు.ఈ క్రమంలో రిపోర్టు ఆధారంగా రైతుల కష్టాన్ని రికవరీ చేయడానికి జిల్లా నుంచి ప్రత్యేక అధికారిని నియమించే అవకాశాలు మెండుగా ఉన్నాయనేది విశ్వాసనీయ సమాచారం.ఈ క్రమంలోనే ప్రత్యేక అధికారి పాలకవర్గాన్ని కూడా రద్దుచేసే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఏది ఏమైనా ఇదే జరిగితే 65 ఏండ్ల కుర్నవల్లి సొసైటీ చరిత్రలో ఇటువంటి ఘటన ఇదే మొదటిసారి.మరి కొన్ని రోజులలో ఎన్నో అవరోధాలు,అడ్డంకులకు మధ్య కుర్నవల్లి సొసైటీలో జరుగుతున్న అవినీతి,అక్రమాలపై వెనకడుగు వేయకుండా "నేటి దినపత్రిక సూర్య" విజయ దుంబిడి మోగించనుంది.

# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్ న్యూస్ ) –** అశ్వారావుపేట మండల పరిధిలోని అచ్యుతాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల దగ్గరికి నేరుగా వెళ్లి విద్యాసామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. పలువురు విద్యార్థుల చేత పాఠశాల బోర్డుపై ఇంగ్లీష్ పదాలను వ్రాయించి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి బాల బాలికలతో ముచ్చటించారు. వారితో నేలపై కూర్చుని అక్షరాలు దిద్దించారు, అలాగే విద్యార్థులకు అందిస్తున్న ఆహారం వంటసరుకులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.





# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**పేదల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు**

**మాజీ జెడ్పీటిసి అంకిరెడ్డి**



**చంద్రుగొండ సూర్య, (మేజర్‌న్యూస్) –** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చంద్రుగొండ మాజీ జెడ్పీటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల అయినా ఇనుముల లక్ష్మి ఇంటి స్లాబ్ పనులకు పూజ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు.అదేవిధంగా ప్రతి ఒక్క గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూస్తమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మాజీ సర్పంచ్ ఇస్లా వత్ రుక్మిణీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నం శెట్టి మహేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అన్వర్, కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ మండల అధ్యక్షులు బుంగా శ్రీను, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చాపల మడుగు రాములు,మెకానిక్ చారి, వేముల కోటి, కడియాల పుల్లయ్య, నిమ్మల వెంకటేశ్వర్లు, నాగరాజు,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బడుగు వెంకటేష్ (చిన్ని),తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రికి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్రరెవిన్యూ, గృహ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని గురువారం ఖమ్మం లోని తన క్యాంపు కార్యాలయంలో మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్ నిర్మాణం కొరకు బిజీ కొత్తూరు గ్రామం లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు, కాలువ నిర్మాణ పనుల కోసం జరిపినట్టు వంటి బాంబ్ పేలుళ్ళ వలన నివాస గృహాలు పగుల్లు వచ్చి దెబ్బతిన్న సుమారు 50 ఇళ్లకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని కోరారు. భూ నిర్వాసితులను ఆదుకోవాలని అలాగే మొండికుంట గ్రామానికి చెందిన పోడు రైతుల సమస్యకు సంబంధించి వినతి పత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో పర్వత నరేష్, పోడు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో క్షుద్ర పూజల కలకలం..

**భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు..**

**భయానకంగా సంఘటన స్థలం..**



**దమ్ముపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండలంలో బుధవారం జరిగిన క్షుద్ర పూజలు ప్రజలలో కలకలం రేపి భయభ్రాంతులకు గురిచేస్తుంది. మండల పరిధిలోని లచ్చాపురం గ్రామంలో నాగ పంచమి రోజున మూడు కూడలి కలిసిన చోట క్షుద్ర పూజలు సామాగ్రితో సంఘటన స్థలం భయానకంగా ఉండడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రాత్రి సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇటువంటి క్షుద్ర పూజలు కార్యక్రమానికి పాల్పడి ఉంటారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలోనే గ్రామంలోని విద్యావంతులైన కొందరు యువకులు ఇటువంటి మూఢనమ్మకాలను నమ్మవద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తూ కూడలిలో భయానకంగా ఉన్న క్షుద్ర పూజల సామాగ్రిని తగలబెట్టారు.

### క్షుద్ర పూజలను ప్రజలు నమ్మొద్దు.. ఎస్సై సాయి కిషోర్ రెడ్డి



మండల పరిధిలోని లచ్చాపురం గ్రామంలో క్షుద్ర పూజలు పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే క్రమంలో రహదారి కూడలిలో పసుపు కుంకుమ వగైరా తో చేసిన కార్యక్రమానికి ఎవరు భయపడాల్సిన అవసరం లేదని స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి గురువారం తెలిపారు ఈ సంఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఇటువంటి క్షుద్ర పూజలు కార్యక్రమాలపై ఫిర్యాదు అందితే నిఘా పెట్టి చర్యలు చేపడతామని ఆయన తెలిపారు క్షుద్ర పూజలు అనేవి మోసపూరితమైన కార్యక్రమాలని వాటిని ప్రజలు పట్టించుకునే అవసరం లేదని ఆయన తెలిపారు.

# బీఎస్ఎన్ఎల్ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరించాలి

**ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**ఎమ్మెల్యే కనకయ్యను కలిసిన బీఎస్ఎన్ఎల్ అధికారులు**





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** బీఎస్ఎన్ఎల్ సేవలు ఇల్లందు నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాలకు విస్తరించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఈ మేరకు ఈనెల 26న జరిగినటువంటి దిశ సమావేశంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు బిఎస్ఎన్ఎల్ అధికారులు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యని పట్టణంలోని వారి క్యాంప్ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గంలో ఉన్నటువంటి రోళ్లపాడు,పూబెల్లి, రోళ్లగడ్డ, బద్దుతండా పరిసర ప్రాంతాల బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనితీరు గురించి అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం పూబెల్లి గ్రామాన్ని అధికారులతో కలిసి సందర్శించి సిగ్నల్ సాంకేతిక సమస్యలు తెలుసుకొని,మారుమూల ప్రాంతాలకు సిగ్నల్ విస్తరణ కొరకు తనవంతు సహాయసహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే కనకయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ భద్రాద్రి జిల్లా ఏజీఎం సుభాష్, ఎస్డీఈ సక్రు, జేటీఓ సైదులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు శివరాంజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, ఎస్సై శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సంపూర్ణత అభియాన్ సమరోహ్ ఆకాంక్ష మేళ





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో నరసింహారావు అధ్యక్షతన సంపూర్ణత అభియాన్ సమరోహ్ ఆకాంక్ష మేళ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులందరూ మునగా, ఆయిల్ పామ్, పత్తిలో అంతర పంటగా మునగ, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులందరూ వ్యవసాయాన్ని చేసి లాభాలను పొందాలని సూచించారు. అనంతరం పి ఎస్ సి ఎస్ చైర్మన్ మండే హనుమంతరావు మాట్లాడుతూ రైతులందరూ నేరుగా వెదజల్లే వరి విధానాన్ని అవలంబించాలని, నానో యూరియా రైతులందరూ వాడాలన్నారు. అదేవిధంగా జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ రైతులందరూ, బయోచార్ ద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుని, భూమి సారాన్ని పెంపొందించవచ్చని, అదేవిధంగా అజోళ్ళ ద్వారా భూమిలో నత్రజని శాతాన్ని పెంపొందించవచ్చని, కావున రైతులందరూ ఈ పద్ధతులను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఆత్మ డిపిడి బి సరిత మాట్లాడుతూ రైతులందరూ పిఎస్బి సుడోమోనాస్, ట్రైకోడెర్మా విరిడి లాంటి జీవన ఎరువులు నర్సరీలో వాడుకొని ముందస్తు రాబోయే చీడపీడలను నివారించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ భరత్ మాట్లాడుతూ రైతులు అధికంగా రసాయనిక ఎరువులు వాడి నష్టపోవద్దని పత్తి మిర్చి వరి వంటి పంటల్లో వచ్చే చీడపీడల నివారణ, పంటల పోషక యాజమాన్యాన్ని రైతులకి వివరించారు.నరసింహారావు మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పించేందుకు బయోచార్, నానో యూరియా,బయో ఫెర్టిలైజర్స్, ఆయిల్ పామ్ పంటలో మునగ అంతర్ పంటగా, డ్రోన్ ఉపయోగం, ప్రకృతి వ్యవసాయ ఘనజీవామృతం, ద్రవజీవామృతం, నీమాస్త్ర తయారీ విధాలను తెలియజేస్తూ వచ్చిన రైతులకు, ప్రజా ప్రతినిధులకు స్టాల్స్ ని ఏర్పాటు చేసి చూపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్వంచ, జూలూరుపాడు, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, కొత్తగూడెం మండలాల రైతులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# పీసా గ్రామ సభలో మద్యం షాప్ ఏర్పాటుకు ఆమోదం





**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఆళ్లపల్లి మండల కేంద్రంలో మద్యం షాప్ ఏర్పాటుపై గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన పీసా గ్రామసభలో మద్యం షాపు ఏర్పాటుపై ప్రజల నుండి ఆమోదం లభించింది. 50 మంది ప్రజలు హాజరైన ఈ పీసా గ్రామ సభలో 48 మంది ప్రజలు మద్యం షాప్ ఏర్పాటుకై మద్దతు తెలుపుతూ చేతులు లేపారు. మద్యం షాప్ ఏర్పాటుపట్ల విముఖత చూపుతో ఇద్దరు చేతులెత్తారు. దీంతో మెజారిటీ ప్రజలు ఏర్పాటుపై ఆమోదం తెలిపినట్లు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వైన్ షాపులో అన్ని రకాల మద్యం బాటిల్ అందుబాటులో ఉంచాలని, ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని, బెల్ట్ షాపు నిర్వాహకులు ఎమ్మార్పీ రేట్ కంటే అదనంగా తీసుకుంటున్నారని ప్రజల నుండి వచ్చిన సూచనల మేరకు కార్యదర్శి శిరీష ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కు ఫిర్యాదు చేస్తామని ప్రజలకు తెలియజేసి తీర్మానం చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ ప్రసాదరావు, పార్టీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## దేవులపల్లి మోహన్ రావు మృతికి సీపీఎం నేతల సంతాపం



**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణ సిపిఎం వినోభాకాలనీ శాఖసభ్యులు, మున్సిపల్ వర్కర్ దేవులపల్లి మోహన్ రావు గురువారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్రకమిటీ అన్నవరపు కనకయ్య, జిల్లాకమిటీ నేత అబ్దుల్ నబీ, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, ఏజే రమేష్ లు వారి స్వగృహానికి వెళ్లి మోహన్ రావు పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి మృతికి సంతాపం ప్రకటిస్తూ కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. మోహన్రావు మరణం పార్టీకి తీరనిలోటని వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు అన్నారు. సంతాపం తెలియచేసిన వారిలో పార్టీ మండలనాయకులు తాళ్లూరి కృష్ణ, సంధ్య, మరియా, కొడెం బోస్, వజ్జా సురేష్, సుడిగాలి వెంకటనర్సయ్య, ఎం.లక్ష్మి, కడారి వెంకటమ్మ, తాండ్ర కాంతమ్మ, సోమలక్ష్మి, యకమ్మ, మమత, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వరుణుడి కోసం రైతన్న చూపు





**అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్)-** ఖరీఫ్ సీజన ప్రారంభమైన వర్షాలు కురవకపోవడంతో రైతున్నలు వరుణుడి కరుణ కోసం ఎదురుచూస్తున్నారు. మే నెలలో కురిసిన వర్షాలు ప్రస్తుత జూన నెలలో మొఖం చాటేయడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. మండలంలో ఇప్ప టికే చాలా మంది రైతులు పత్తి విత్తనాలు నాటారు. విత్తిన విత్తనం భూములో నుంచి మొలక వచ్చి ఆకాశం వైపు చూస్తున్నాయి. మొక్క జొన్న ఇతర పంటకు విత్తనం విత్తడానికి సంసిద్ధంగా ఉన్న రైతన్న ఎప్పుడు వర్షం వస్తుంది. ఎప్పుడు విత్తనం విత్తాలంటూ దీర్ఘాలోచనలో పడ్డారు. అశ్వారావుపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పొలాల్లో పంట సాగు చేయడానికి పొలాలను సిద్ధం చేశారు.మరికొందరు కంపచెట్లు, ఇతర వ్యర్థాలు తొలగించి శుభ్రం చేస్తున్నారు. మరికొందరు రైతులు ఇప్పటికే వరిసాగు చేయడానికి నారు సిద్ధం చేసుకున్నారు. మండలంలోని ఉట్లపల్లి, వినాయకపురం, నారాయణపురం, గుమ్మడవల్లి, బొచ్చువారిగూడెం, నందిపాడు, ఆసుపాక, మల్లయిగూడెం, కవిడిగుండ్ల గ్రామాల్లో రైతులు వరి అధికంగా సాగు చేస్తారు. ఈసారి రుతుపవనాలు ముందుగా వచ్చినప్పటికి జూన్ నెలలో మందగించి వర్షం కురవలేదు. దీంతో పంట సాగు చేయడానికి వర్షం కోసం ఎదురుచూపులు తప్పడంలేదు. కనీసం బోర్లు, బావుల కింద పంటలు సాగు చేద్దామన్న వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోతే వరికి తగినమేర నీరందించలేక నష్టపోవాల్సి వస్తుందేమోనని మదనపడుతున్నారు. ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో రైతులు పంట సాగు చేయడానికి పెట్టుబడి సాయం అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు ప్రభుత్వ ప్రాథమిక వ్యవసాయ శాఖ కేంద్రాల వద్ద నుంచి సిద్ధంగా పెట్టినప్పటికి కొందరు రైతులకు డబ్బులు లేక వ్యవసాయంవైపు మక్కువ చూపకుండా ఆలస్యం చేస్తున్నారని తెలుస్తోంది. అయితే ప్రైవేట్ పరంగా ఎరువులు, విత్తనాల వ్యాపారులు రైతులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని వాటి పై విజిలెన్స్ తనిఖీలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# వేపలగడ్డలో యధేచ్చగా మట్టిదందా

**ఇందిరమ్మ ఇళ్లపేరుతో అక్రమ మట్టితోలకాలు**

**మట్టిదందాతో లక్షలరూపాయలు దండుకుంటున్న భూబకాసురులు**

**నిద్రమత్తులో రెవెన్యూ, మైనింగ్ శాఖల తీరు**

**మట్టిదందాను అరికట్టాలని ప్రజల వేడుకోలు**





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం వేపలగడ్డ గ్రామసమీపంలో గల ఓ కుంట నుండి అక్రమ పద్ధతిలో యధెచ్చగా మట్టి త్రవ్వకాలు జరుగుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో ట్రాక్టర్ యజమానులు మట్టిని అమ్ముకుంటు వ్యాపారం చేస్తున్నారు. ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి పీసా వంటి చట్టాలు తమకు వర్తించవని తమనెవరూ ఏమీ చేయలేరనే ధీమాతో అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టి లక్షలకు పడగలెత్తుతున్నారు. అక్రమ మట్టిదందాను ఇదేంటని స్థానికులెవరైనా ప్రశ్నిస్తే ఇందిరమ్మ ఇళ్లకు అని చెప్పడం విస్మయానికి గురిచేస్తోంది. గట్టిగా అడిగితే భౌతికదాడులు చేసేందుకు సైతం ఈముఠా సిద్ధంగా ఉన్నారంటే పరిస్థితి ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మట్టిని ట్రాక్టర్లతో తరలిస్తూ ఒక్క ట్రిప్పుకు రూ 600 నుంచి రూ 700 వందల వరకు వసూలు చేస్తున్నారు. ఇల్లందు పట్టణంతో పాటు చుట్టుప్రక్కల సమీప ప్రాంతాలకు యధేచ్చగా మట్టిని తరలిస్తూ లక్షల రూపాయలను ఆర్జిస్తున్నారు. మట్టి దందాను అరికట్టాల్సిన రెవెన్యూ, మైనింగ్ శాఖాధికారులు నిద్రావస్థను వీడి అక్రమ మట్టి తొలకాలపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతి లేకుండా మట్టితవ్వకాలు జరిపితే కఠిన చర్యలని సంబంధిత అధికారులు జారీచేసిన ఆదేశాలు బేఖాతర్ చేస్తున్నారు. పేదలు నిర్మించుకునే ఇండ్లకు మట్టి తవ్వకాలు జరిపితే స్థానిక తహసిల్దారు నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అలాంటి అనుమతి ఏమీలేకుండా కుంటలలో, చెరువులలో మట్టిని తోలుకుంటున్నారు. ఈ విషయం బొజ్జాయిగూడెం పంచాయతీ వారికి తెలిసినప్పటికీ మౌనంగా ఉండటం వెనుక మతలబు ఏంటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి ఈ అక్రమ మట్టితవ్వకాలు జరుపుతున్న భూబకాసురులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె




**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వారావుపేట రైతు వేదికలో ఐదు రోజులపాటు నిర్వహించే సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ ఆకాంక్షమేళ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న సబ్సిడీ విత్తనాలు, రైతు భరోసా, రైతు బీమా, పీఎం కిసాన్, ఫార్మర్ రిజిస్ట్రీ, ప్రకృతి వ్యవసాయం, అజోల్ల పెంపకం, బయోచార్ డెమో, మునగ సాగు, గురించి రైతులకు వివరించారు.అజోల్ల పెంపకం ,బయోచార్ తయారీ గురించి రైతు వేదికలో ప్రదర్శన సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే వివిధ పథకాలు, ప్రకృతి వ్యవసాయం, బయో చార్ అజోల్లా పెంపకం గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పి రవికుమార్ మండల వ్యవసాయ అధికారులు పి శివరాం ప్రసాద్, చంద్రశేఖర్ రెడ్డి, అరుణ్‌బాబు, వినయ్, అనూష, నియోజకవర్గ మండల ఏఈఓలు సొసైటీ చైర్మన్ సత్యనారాయణ, రైతులు జూపల్లి రమేష్ బాబు, సుంకవల్లి వీరభద్రమ్, మొగళ్ళకు చెన్నకేశవరావు, చిలుకూరి రాంబాబు, మండల రైతులు పాల్గొన్నారు.

# బిసిలకు42 శాతం రిజర్వేషన్‌లను తక్షణమే కేంద్ర ప్రభుత్వం అమలు చేయలి – టిజే యస్




**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** బీసీలకు 42% రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి అన్నారు. గురువారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడారు.ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అదేస్ఫూర్తితోటి సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేయుట కొరకు రాష్ట్రంలోని వివిధ సామాజిక శక్తులు తెలంగాణ జన సమితి చేసిన పోరాటాలు ప్రయత్నాల మూలంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే ఆర్డినెన్స్ సాధించుకోగలిగామని ఇది ప్రజా విజయమని తెలంగాణ జన సమితి అభిప్రాయపడుతుందన్నారు.సాధించుకున్న రిజర్వేషన్లకు చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ ఆమోదించిన బిల్లులకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలనీ తెలంగాణ జనసమితి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన జరిపిన అనంతరం బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు, అలాగే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లును ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయకుండా పార్లమెంట్ లో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని కోరుతున్నామన్నారు. బి. సి రిజర్వేషన్లపై, బిజెపి.వాదన అసంబద్ధమైనది. రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిన విధానాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఆమోదించకపోవడం ఫెడరేషన్ స్ఫూర్తికి విరుద్ధం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యం అంటేనే ప్రజల భాగస్వామ్యం నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ సమాజంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజాభాగస్వామ్యాన్ని విస్తరించడానికి రిజర్వేషన్లు కీలకము ఈ రిజర్వేషన్లు అమలు పరిచి ప్రజల భాగస్వామ్యం చేయకపోవడం అప్రజాస్వామికమేన్నారు. బిజెపి ప్రభుత్వం ఈ విశాల దృకృథాన్ని అర్థం చేసుకోకుండా ప్రజలను గంధర గోల పరిచే ప్రయత్నం చేస్తున్నది.మతం రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ నిక్కచ్చిగా తన వైఖరి చెప్పకుండా దాటవేస్తూ దోబూచులాడుతోంది. ఈనేపథ్యంలో నడుస్తున్న వర్షాకాలసమావేశాలలోనే పార్లమెంట్ బిల్లుపెట్టీ తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూాందన్నారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపా అధ్యక్షుడు మూల నాగిరెడ్డి, మద్రి మధుసూదన్ రెడ్డి, రామారావు, మేడేపల్లి రాజయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 3న వరంగల్‌లో రాష్ట్ర పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** ఈనెల 3న వరంగల్‌లో రాష్ట్ర పద్మశాలీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి దూలం నటరాజ్, ప్రచార కార్యదర్శి మాటేటి విశాల్ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లా లోని కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్, రత్న హొటల్ ఎదురుగా, హనుమాన్ టెంపుల్ లేన్, పోచమ్మమైదాన్‌లో వేదికకు హాజరయ్యే వాళ్ళు తప్పకుండ వధూవరులు పోస్ట్ కార్డు సైజ్ ఫొటోతో పాటు బయోడేటాతో సహా హాజరు కావాలని పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం ములుక శ్రీనివాస్ 9704360703 ను సంప్రదించాలని తెలిపారు.

# గురుకుల పాఠశాలలో ఆరోగ్య శిబిరం

**హాస్టల్లో వసతి సౌకర్యాలు పరిశీలించిన అధికారులు**





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు.విద్యార్థులకు ఆరోగ్యానికి సంబంధించిన తగిన సలహాలు సూచనలు తెలియజేశారు. ఆర్ఓ ప్లాంట్ పనితీరు, హాస్టల్ గదులు, బాత్ రూమ్స్ పరిశీలించారు.నిలువ నీరు ఉండకుండా చూసుకోమని సలహాలు ఇచ్చారు అదేవిధంగా విద్యార్థుల వ్యక్తిగత శుభ్రతకు సంబంధించిన విషయాలు తెలియజేశారు. ఈ హెల్త్ క్యాంపులో డాక్టర్ పుల్లారెడ్డి (ప్రోగ్రామ్ ఆఫీసర్ టి. బి విభాగం), డాక్టర్ ఇమ్మానుయేల్ ఎపిడెమియాలోజిస్ట్, డాక్టర్ రాజు జగన్నాథపురం పి. హెచ్. సి,ఆర్ బిఎస్ కే పాల్వంచ టీం డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం.....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-8 నుంచి ఇంటర్ వరకు చదివే ఆడపిల్లలకు సైకిల్స్ పంపిణీ, -5 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**-470 కోట్లతో పాలేరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి చర్యలు, -కూసుమంచి జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం బ్యూరో/కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్ జూలై -31:** ఎన్ని ఆర్థిక ఇబ్బందులు, కష్టాలు ఉన్నా పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం కూసుమంచిలో పర్యటించి 5 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, జిల్లా పరిషత్ హైస్కూల్ లో పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిళ్ల పంపిణీ, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కూసుమంచి మండలంలో 5 కోట్ల 50 లక్షలతో జూనియర్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడమే కాకుండా, డిసెంబర్ చివరి వరకు పనులు పూర్తి చేసి జూనియర్ కళాశాలను ఈ సంవత్సరంలోనే ప్రారంభిస్తామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 8 నుంచి 10వ తరగతి చదివే ఆడ పిల్లలకు గత సంవత్సరం సైకిళ్ళను పంపిణీ చేశామని అన్నారు. ప్రస్తుతం 8వ తరగతి వచ్చిన విద్యార్థినులకు సైకిళు ్ళ పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం 8 నుంచి ఇంటర్ వరకు చదివే బాలికలకు సైకిల్స్ అందిస్తానని అన్నారు. విద్యారంగంలో కాస్త వెనుకబడి ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని విద్య పట్ల అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. గత 20 నెలల కాలంలో 470 కోట్ల రూపాయలను విద్యా రంగంలో పాలేరు నియోజకవర్గానికి మంజూరు చేశామని అన్నారు. 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, 208 కోట్లతో జే.ఎన్.టి.యూ. ఇంజనీరింగ్ కాలేజీ, 46 కోట్లతో ఐటిఐ కళాశాల, 5.5 కోట్ల జూనియర్ కళాశాల, తిరుమలాయపాలెం హాస్టల్ 2 కోట్ల 70 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచామని అన్నారు. హైదరాబాద్ సమీపంలో అభివృద్ధి చేస్తున్న ఫోర్త్ సీటీ లో పిల్లలకు నైపుణ్యం నేర్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ నిర్మిస్తున్నామని అన్నారు. ఆర్థికంగా ఎన్ని కష్టాలు ఉన్న పేద పిల్లలను మణి రత్నాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. పిల్లలకు ప్రభుత్వం సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తుందని అన్నారు. పాఠశాలలో 3 కంప్యూటర్ ట్రైనింగ్ ట్యూటర్ లను నియమించేందుకు 3 లక్షల నిధులు మంత్రి మంజూరు చేశారు. పాఠశాల కాంపౌండ్ వాల్ తో పాటు పాఠశాలకు ఆదాయం వచ్చేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేస్తుందని, ఇందులో భాగంగా జూనియర్ కళాశాలను 5 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారని, డిసెంబర్ చివరి నాటికి పాఠశాల ఎదురుగా జూనియర్ కళాశాలను సిద్ధం చేస్తామని అన్నారు. ప్రస్తుత స్కూల్ లో 177 మంది విద్యార్థులు 10వ తరగతీ చదువుతున్నారని, ఇక్కడ జూనియర్ కళాశాల రావడం చాలా సంతోషకరమని అన్నారు. పాఠశాలకు రెగ్యులర్ గా వచ్చేందుకు ఆడపిల్లలకు దోహదపడేలా మంత్రివర్యులు ట్రస్ట్ ద్వారా సైకిళ్ళు పంపిణీ చేస్తున్నారని అన్నారు. చదువు మించిన ఆస్తి మరోకటి లేదని, చదువు ఉంటే జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. పీఎం శ్రీ క్రింద ఈ పాఠశాలను ఎంపిక చేసి ల్యాబ్, ఏఐ టూల్స్ ద్వారా విద్యా బోధన వంటి అనేక సౌకర్యాలను కల్పించామని, పిల్లలు ఈ సదుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువు కోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కూసుమంచి మండలానికి చెందిన 75 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు సైకిళ్లను అందజేసి మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ స్కూల్ ఆవరణలో సైకిల్ నడిపి పిల్లల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.










# సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రణాళికలు.....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి వర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని మొత్తం పరిశీలించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ డ్రాఫ్ట్ ప్లాన్ వివరాలను ఆర్ అండ్ బీ అధికారులు, జిల్లా కలెక్టర్ ల నుంచి మంత్రివర్యులు తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలం పూర్తి స్థాయిలో చదును చేయాలని అన్నారు. ఈ స్థలంలో పాతబడిన, అనవసరమైన నిర్మాణాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి సూచించారు .మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, డిజైన్ తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండాలని అన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని మంత్రి సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు వేసేలా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మండల కార్యాలయ సముదాయం అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్ లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టెందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణి పురోభివృద్ధికి సహకరించినందుకు అభినందనలు

## -పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం చేసిన ఐ ఎన్టీ యూ సీ




**సత్తుపల్లి మేజర్ జిల్లా కార్యకర్తలు:** సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ గురువారం పదవి విరమణ చేయుచున్న బొంతు రమేష్ బాబు డిప్యూటీ సూపర్డెంట్ , డి.వెంకటేశ్వరరావు జనరల్ అసిస్టెంట్ ఉద్యోగులను ఐ.ఎన్ .టీ.యు.సి పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందన జ్ఞాపకను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొంతు రమేష్ బాబు ,వెంకటేశ్వరరావు లు సింగరేణిలో సుమారు 39 సంవత్సరాలు రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన ఉద్యోగులు బొంతు రమేష్ బాబు , డి.వెంకటేశ్వరరావు లు అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , సిహెచ్పి ఇన్చార్జ్ చంద్రమౌళి , నాయకులు ప్రసన్న , కిషన్ రావు , శ్రీధర్ , మురళి , రషీద్ , బాలకృష్ణ , కాజా , శ్రీనివాసరావు , వెంకటేశ్వర్లు , పొట్టి కిరణ్ , కేతనేని శ్రీనివాస్ , రాము , మొయినుద్దీన్ , రమేష్ , మోహన్ , కట్ట కృష్ణ , యాకూబ్ షరీఫ్ , రమేష్ , గోపి , రాజేందర్ , షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# హలో మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో మీ కౌగిలింతలు ఆపండి

## - ఎప్పటికైనా అలీనా విదేశాంగ విధానానికి కట్టుబడి ఉండండి.
## - భారతదేశ కోసం ప్రజల కోసం పనిచేయండి అమెరికా కోసం కాదు.
## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** భారత్ పై ఆంక్షలు విధిస్తూ రోజురోజుకు తన వికృత రూపాన్ని ప్రదర్శిస్తూ భారతదేశంపై పెత్తనానికి ప్రయత్నిస్తున్న భారతదేశం పై పెత్తనానికి ప్రయత్నిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో మోడీ గారు మీ కౌగిలింతలు ఆపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఎద్దేవా చేశారు ఇంతకుముందే భారత దేశ యువకులకు అమెరికా సంస్థలు ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వొద్దని ముందు అమెరికా దేశస్థులు ఇచ్చిన తర్వాతే మిగతా వారికి ఇవ్వాలంటూ అల్టిమేట్ ఇచ్చి వారం గడవక ముందే ఇప్పుడు రష్యా తో భారతదేశం వ్యాపారం చేస్తున్నందుకు అదనంగా 25% సుంకాలు వేస్తున్నట్లు ప్రకటించడమే కాకుండా అదనంగా జరిమానాలు విధిస్తామంటూ అది ఆగస్టు ఒకటి నుంచి అమలవుతుందని హుకుం జారీ చేస్తూ భారత్ పై పైఆంక్షలు మీద ఆంక్షలు పెడుతుంటే మోడీ గారు ఇంకా ట్రంపులు నా మిత్రుడు అంటూ కౌగిలింతల మీద కౌగిలింతలు చేసుకోవడం ఇది దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు పెహల్గాం దాడుల తర్వాత సింధూర్ యుద్ధం ప్రకటించిన నేపథ్యంలో భారతదేశం మొత్తం మోడీకి అండగా నిలబడితే భారత ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ అర్థాంతరంగా యుద్ధాన్ని ఆపివేసి భారత దేశ సైనిక శక్తిని మనోభావాలు. ప్రజల యొక్క మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు సింధూర యుద్ధం ఆపటా నికి తానే కారణమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక సందర్భాల్లో ఇప్పటికి 29 సార్లు ప్రకటన చేస్తే ప్రధానమంత్రి సమాధానం చెప్పకుండా పార్లమెంట్లో సమాధానాన్ని దాటవేస్తున్నారని విమర్శించారు పార్లమెంటును భారత ప్రజల సైతం పక్కదారి పట్టిస్తూ అమెరికాకు వంతపడటం మానుకోవాలని హితోపలికారు నెహ్రూ కాలం నాటి భారతదేశ అలిన విదేశాంగ విధానాన్ని అమెరికాకు గులాం గిరి చేస్తున్న విధానాన్ని వెనక తీసుకొని భారతదేశాన్ని అమెరికా అతిపెద్ద మార్కెట్ గా చూస్తూ వ్యాపారం కోసమే మనతో దోస్తీకి సిద్ధమవుతుంది తప్ప మన దేశ ప్రయోజనాలను దెబ్బతీస్తున్న అమెరికా కుట్ర నుండి బయటకు వచ్చి మన దేశ సర్వసత్తాక సార్వభౌమత్వాన్ని లౌకిక రాజ్యాంగాన్ని కొనసాగించాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

## - సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి 'మడిపల్లి '



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఖమ్మం బస్టాండ్ సెంటర్ నుండి తహశీల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన లబ్దిదారులందరికీ ఇల్లు ఇవ్వాలని తహసీల్ కార్యాలయం ఎదుట గంటసేపు ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ మద్దెల రమాదేవికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అని ఆ పార్టీ కార్యకర్తలను నియమించి, వారు నిర్ణయించిన పేర్లని ఎంపికలు చేశారని ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యం లేకుండా అధికారులే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్, ఆ పార్టీ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, పాపినేని రామ నరసయ్య, తెల్లాకుల శీను, సునీత, కొమ్ము కమలమ్మ, గుగులోతు నరేష్, గుమ్మా ముత్తారావు, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు

# వైద్య వృత్తి ఎంతో ఆదర్శప్రాయమైనది!

## -అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ ( ఐటీడీఏ), - డాక్టర్ సైదులు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** వైద్య మరియు ఆరోగ్య శాఖలో గత నలభై సంవత్సరాలు సుదీర్ఘ సేవలందించిన శ్రీమతి కె సుధారాణి గారు పిహెచ్సి కామేపల్లి నుండి సామాజిక ఆరోగ్య అధికారిగా నేడు ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా అధికారులైన డాక్టర్ సైదులు గారు అడిషనల్డీఎమ్, %డ%హె చ్ ఓ (ట్రైబల్(ఐటిడిఏ) భద్రాచలం మరియు పిహెచ్సి వైద్యాధికారైన డాక్టర్ చందన డాక్టర్ శిరీష గారు ఆధ్వర్యంలో మరియు పిహెచ్సి హెచ్ఈఓ కే వెంకటేశ్వర్లు పదవి విరమణ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడం అయినది ఇట్టి కార్యక్రమానికి పిహెచ్సి సిబ్బంది వైద్యాధికారులు మరియు సూపర్వైజర్ స్టాఫ్ మరియు మగ ఆరోగ్య కార్యకర్తలు మహిళా ఆరోగ్య కార్యకర్తలు హాజరైనారు. ఈ సందర్భంగా డాక్టర్ సైదులు గారు మాట్లాడుతూ వార దించిన సేవలు గురించి మరియు వారితో ఉన్న సన్నిహితం గురించి మరియు వారి నుంచి పనితనంలో ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని తెలియజేసినారు.

# ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు

## - 21.5 గ్రాముల బంగారం. 200 గ్రాముల వెండి , రూ 9400 నగదు స్వాధీనం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** దొంగతనాలకు పాల్పడుతున్న సత్తుపల్లి పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులను పోలీస్ వారు పట్టుకున్నారు. కల్లూరు ఏసిపి ఏ రఘు ఆదేశాల మేరకు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఎస్సై ఎన్ వీరేందర్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు పోలీసులు చూసి పరారీ అవుతుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు చేసిన దొంగతనాలు వివరించారు. సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపిన వివరాలు ప్రకారంసత్తుపల్లి గ్రామ శివారు వేంసూర్ రోడ్డు మెట్ట ఆంజనేయ స్వామి గుడి దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా సత్తుపల్లికి చెంది నకందుకూరిసోమాచారి, మారోజు సూర్య ప్రకాష్, కందుకూరి రత్నగిరి అదుపులోకి తీసుకొని విచారించగా వీరు వద్ద నుండి 21.5 గ్రాముల బంగారపు ముద్ద, 200 గ్రాముల వెండి వస్తువులు, రెండు ఎ సెల్ ఫోన్స్, నగదు9400/రూ// లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి కోర్టుకి రిమాండ్ కి పంపినట్లు సిఐ శ్రీహరి తెలిపారు. దొంగల్ని పట్టుకున్నందుకు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ని, ఎస్ ఐ ఎన్ .వీరేందర్ ని సిబ్బందిని ఏసిపి ఏ రఘు అభినందించినారు.

# పులి గుండాల పర్యాటక అభివృద్ధి కమిటీ సమావేశం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....** పులిగుండాల పర్యాటక కేంద్రం గా అభివృద్ధి కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. పర్యాటక రంగంలో మండలంలోని పులిగుండాల ప్రాజెక్ట్ ని ఎకో టూరిజంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. అందులో భాగంగా గురువారం బ్రహ్మళ్లకుంట పంచాయితీ పరిధి లోని పులిగుండాల ప్రాజెక్ట్ వద్ద ఎంపీడీఓ అన్నపూర్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో అన్నపూర్ణ పులి గుండాల ప్రాజెక్టు పరిసరాలను పరిశీలించారు. ఎకో టూరిజం గా పులిగుండాల ప్రాజెక్టుని ఏకో టూరిజం గా అభివృద్ధి చేస్తూ పర్యాటకులకు బస ఏర్పాటు, పర్యాటకులు అటవీ ప్రాంతం అందాలను తిలకించేందుకు రవాణా సౌకర్యం, పర్యాటకులకు భోజనాలు, మంచినీళ్లు ఇతర సౌకర్యాల ఏర్పాట్లు వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. పర్యాటకులను ఆకర్షించేందుకు కార్యాచరణ ప్రణాళికలపై చర్చించి సూచనలను రూపొందించారు. ఈ సమావేశం లో సి ఏ యం ఓ డి డి రాములు ఏ ఇ యశ్వంత్ కుమార్ ఆర్ ఐ సక్రు, బీట్ ఆఫీసర్ భరత్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-ప్రజలు సామాజిక బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి,-జర్వం లక్షణాలు ఉంటే ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి
-కూసుమంచి మండలం కేంద్రంలోని, ఆయుర్వేద, యునానీ, హోమియో ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు పని చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కూసుమంచి మండలం కేంద్రంలోని ఆయుర్వేద, యునానీ, హోమియో ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ.పి. సేవలు, మందుల అందుబాటు, సూచిక బోర్డు, వైద్య సేవలు, ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి, ప్రసూతి కాన్పుల గది, ఆపరేషన్ థియేటర్ పరిశీలించారు. డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్యం పై సమగ్రంగా వివరాలు తెలిపి మందులు వాడే పద్దతిని వివరించాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండా లని సూచించారు. అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.గర్బిణిల కాన్పుల గదిలో కావాల్సిన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించి, ఆసుప త్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు దృష్టి పెట్టాలని వైద్యులకు సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల, ఆవరణంలో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా,







డెంగ్యూ, తదితర వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వైద్యాధికారులు డా. సాయికుమార్, డా. లక్ష్మీలోహిత, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# నేలకు .. పంటకు...రైతులకు మేలు నానో యూరియా

## – రైతులకు వివరించిన ఏవో ప్రసాద్ రాజు.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....





నానో యూరియా వాడకంతో రైతుకి, పంటకు, నేలకు, పర్యావరణానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ఏవీఎస్ ప్రసాద్ రాజు వివరించారు. ఐఎఫ్‌ఎఫ్‌సిఓ, వ్యవసాయ శాఖ సంయుక్తంగా పంటపై నానో యూరియా పిచికారి ప్రదర్శన నిర్వహించారు. పెనుబల్లి మండలం యడ్ల బంజర్, గంగదేవిపాడు గ్రామాలలోని బన్నే వేణు, కంచె నాగమురళి కృష్ణ పత్తి చేలో ఐఎఫ్ ఎఫ్ సి ఓ ప్రతినిధి మహేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి ఏవీఎస్ ప్రసాద్ రాజు కలిసి అవగాహన కల్పించారు. నానో యూరియా భారత దేశ ఉత్పాధన అని దాని ప్రయోజనాలను వివరించారు. 500 ఎంఎల్ నానో యూరియా బాటిల్ ఒక బస్తా యూరియా ప్రత్యామ్నాయంగా వాడొచ్చు. నానో ధర యూరియా బస్తా కంటే తక్కువని నత్రజని, పోషక వినియోగ సామర్థ్యం అధికంగా వేసిన ఎరువు 90 శాతం వినియోగమవుతుంది. అదే సాంప్రదాయ యూరియా పోషక సామర్థ్యం 30 శాతం ఉంటుంది. యూరియా త్వరగా గాలిలో కలిసి పోతుంది. భూమిలోకి పొరల్లోకి చేరుతుంది. ఒక బస్తా యూరియా ఉస్పాదక ఖర్చు 2880 నుండి 3000 రూపాయలు అవుతుంది. అదే 500 ఎంఎల్ నానో యూరియా ఉత్పాదక ఖర్చు రూ.225 మాత్రమే అవుతుంది. ఒక బస్తా యూరియా రూ.266. 50 రైతుకు ఇస్తే మిగతాది సబ్సిడీ రూపంలో ఉత్పాదక సంస్థలకు చెల్లించాలి. అది భారతదేశ ఆర్థిక పరిస్థితిపై భారం పడుతుంది.

నానో యూరియా వాడకం వలన సేంద్రీయ పోషకాలైన క్యాల్షియం, ఐరన్, ఆఫర్, మాంగనీస్, జింక్, కోబాల్ట్ అంటే సూక్ష్మక పోషకాలను మొక్కకు అందిస్తుంది. ఒక్క ఆరోగ్యంగా పెరిగి మంచి దిగుబడిని పొందవచ్చు. నానో యూరియా వాడకం ద్వారా పర్యావరణానికి ఎటువంటి హాని కలగదు. ఇన్ని లాభ ప్రయోజనాలు ఉన్న నానో ఏరియా ను వినియోగించి కాలానుగుణంగా వస్తున్న వ్యవసాయ పరిశోధన ఫలితాలను పొందాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో మండల ఏవో ప్రసాద్ రాజు, తాళ్లపెంట క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి జి. నాగరాజు రైతులు పాల్గొన్నారు.

# దండి సురేష్కు మహిళల సన్మానం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :





సిపిఐ జిల్లా కార్యదర్శిగా నూతన బాధ్యతలు స్వీకరించిన దండి సురేష్ ను వరంగల్ క్రాస్ రోడ్ లోని అయోధ్య నగర్ 4వ వీధి, వెంకట సాయి సుధా నగర్ 5వ వీధి మహిళలు తమ కాలనీలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొకేలను అందజేసి సెలవులతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. అనంతరం దండి మాట్లాడుతూ... మహిళలు ఇంత పెద్ద ఎత్తున హాజరై తనపై చూపిన అభిమానానికి ధన్యుడినన్నారు. మున్ముందు కూడా మహిళా మణుల సహాయ సహకారాలు సిపిఐ పార్టీకి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యుడు దండి రంగారావు, ప్రముఖ లాయర్ కత్తి శివకుమారి, మహిళలు జ్వాలా, రచన, రత్న ,జయశ్రీ ,రజిని, రాధిక, ఉపేంద్ర లక్ష్మి, జూసెట్టి ఉమా, పిన్ని నాగమణి ,ఆకుల జానకి ,విద్యావతి, నాగలక్ష్మి, స్వప్న, శిరీష రోజా ప్రశాంతి రామా విజయ, జానకి ,ఐరప్పన్ ,ఉమా, పిన్ని ,పద్మ, ఆకుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

## – సుశీలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు సూర్య న్యూస్ జూలై 31 : మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కాలంలో మృతి చెందిన పలు కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న పలువురును సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి నివాస గృహాలకు వెళ్లి పరామర్శించి ఓదార్చారు టి వెంకటాపురం గ్రామంలో వినుకొండ సుశీలమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఇది ఇలా ఉండగా తాళ్లూరు గ్రామంలో మట్టా హనుమంతరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అందులో భాగంగా పెద్దకొరుకొండి గ్రామంలో కోమటి రామకృష్ణ కుట ుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారువెంకటాపురం గ్రామంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు భర్త అయినటువంటి దర్గయ్య కిడ్నీ సంబంధిత సమస్య తో బాధపడుతుండగా వారి నివాస గృహానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శించి త్వరగా కోలుకోవాలని కాంక్షించారుపోచవరం ఎస్సీ కాలనీలో జరిగిన దశదిన కార్యక్రమంలో సండ్ర పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారుఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్ పోచవరం సొసైటీ చైర్మన్ నర్వనేని పెద్ద అంజయ్య చింతలపూడి బారిస్టర్ తాళ్లూరి శ్రీనివాసరావు రాఘవరావు గ్రామ శాఖల బి అర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సొసైటి మాజీ చైర్మన్ బండారు పుల్లయ్య మృతి..

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



కొణిజర్ల గ్రామానికి చెందిన బండారు పుల్లయ్య (ఎర్ర పుల్లయ్య)(64)కురుమ గుండెపోటుతో మృతిచెందారు .గురువారం ఉదయం వరి పొలం నాటు వేపిచ్చేందుకు కూలీలతో కలిసి పని చేపిస్తూ ఒక్కసారి గుండెపోటు రావడంతో కిందపడిపోయాడు. గమనించిన పక్క పొలం రైతు యర్ర శ్రీను వెంటనే ఆయన వద్దకు చేరుకొని సిపీఆర్ చేసిన ఫలితం దక్కలేదు.గోపవరం సొసైటి చైర్మన్ గ పనిచేసారు.సిపిఐ పార్టీ లో క్రియాశీలకంగా వ్యవహరించారు.కురుమ సంఘం మండల కమిటీకి గౌరవ సలహాదారులుగా వున్నారు.పుల్లయ్య మృతి పట్ల ఖమ్మం జిల్లా కురుమ సంఘం నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతునికి భార్య ,ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

# "నారాయణపురంలో కొత్త వెలుగు"







కల్లూరు : సూర్య (మేజర్ న్యూస్)-

మండలంలోని నారాయణపురం గ్రామం గురువారం తెల్లవారు జామున ఉత్సాహభరిత వాతావరణంలో మేల్కొంది. తెలంగాణ రెవెన్యూ, గృహని ర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగ్రా మంలో నిర్మించిన నూతన గృహంలో గృహప్రవేశ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం 4.30 గంటల శుభముహూర్తం రాగానే వేదపండితుల మంత్రోచ్ఛారణ లతో పవిత్ర పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యా యి. యజ్ఞ వేదిక ముందు వెలిగిన పవిత్ర జ్యోతి, కొత్త ఇంటి గోడలపై అలంకరించిన తోరణాలు గ్రా మానికి పండుగ వాతావరణం తెచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస రెడ్డి తన సతీమణి మాధురి, తల్లి స్వరాజ్యం, సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శ్రీలక్ష్మి దంపతులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. గ్రామమంతా ఆనందోత్సాహాలతో నిండి పోయింది. పెద్దలు, బంధువులు, స్నేహి తులు, స్థాని కులు హాజరై మంత్రి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి ారు. కొత్త గృహ గడప దాటిన క్షణంలో గ్రామమంతా హర్షధ్వానాలతో మార్మో గింది. ఈ గృహప్రవేశం కేవలం ఒక శుభకార్యం మాత్రమే కాకుండా, నారాయణపురం ప్రజలకు గర్వకా రణం, స్వగృహ గౌరవంగా నిలిచింది. గ్రామ సాక్షిగా బంధుత్వం, ఆప్యాయత, ఆనందం కలిసిన ఆ క్షణాలు చిరస్మరణీయమయ్యాయి.

# అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

## -ప్రిన్సిపల్ షేక్ బురాన్..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-

మండల కేంద్రం లోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ డిగ్రీ గురుకుల కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్సిఓ, సిహెచ్. రాం బాబు, కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురన్ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందం ర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డిగ్రీ విభాగంలో కెమిస్ట్రీ01, కామర్స్01, జువాలజీ 01 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సంబంధిత సబ్జెక్టులు బోధించేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీలో 55 శాతం మార్కులు ఉన్నవారికి, నెట్, సెట్, లేదా పీహెచ్డీలో బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గలవారు ఆగస్టు 7వ తేదీ గురువారం డిగ్రీ గురుకుల కళాశాలలో డెమో, ఇంటర్వ్యూ కు రావాలన్నారు. అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు ఒరిజినల్, జిరాక్స్ పత్రాలతో హాజరుకావాలని, ఏవైనా వివరాల కొరకు 9059490623, ,9392540836 ను సంప్రదించాలన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలి

-కవితను విమర్శించే స్థాయి కాంగ్రెస్ మహిళా నాయకులకు లేదు

-తెలంగాణ జాగృతి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ వీరన్న





కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)-

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని తెలంగాణ జాగృతి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ డి వీరన్న అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరన్న మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను ఆమోదించాలని కోరుతూ ఈనెల 4,5, 6 తేదీలలో హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరిగే తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితక్క నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు. బీసీలకు న్యాయం చేయాలని గత రెండు సంవత్సరాల నుండి ఏకధాటిగా బీసి హక్కుల కోసం ఉద్యమిస్తున్న కవితక్క పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి క్యాబినెట్లో ఆర్డినెన్స్ చేయడం జరిగిందని దానిని ఆమోదించేంతవరకు జాగృతి పోరాటం చేస్తుందన్నారు. నేడు బీసీ సంఘాల జేఏసీగా ఉద్యమిస్తున్నారంటే దానికి కారణం కవితక్క అని అన్నారు. కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల వివక్షతను చూపిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల వివక్షతను ప్రదర్శిస్తూ పబ్బం గడుపుతుందని అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని మహిళ కాంగ్రెస్ నాయకులు బీసీల కోసం పోరాటం చేస్తున్న కవితక్క మీద అవాకులు, చవాకులు పేలితే సహించేది లేదని హెచ్చరించారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి కోసం బహిరంగ చర్చకు సిద్ధం అని అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు కవితక్కని విమర్శించే అర్హత లేదని పేర్కొన్నారు. బీసీ బిల్లుకు చట్టబద్ధత కోసం జరిగే నిరాహార దీక్షను జిల్లాలోని సబ్బండ వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పవన్ నాయక్, విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ లకావత్ సురేష్, రాయల రమణయ్య, మాలోత్ రాజేంద్ర నాయక్, పృధ్వి, రేణుక, స్వరూప, ఆదినారాయణ, ప్రవీణ్, ప్రసాద్, వెంకన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -

మండల పరిధిలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో కుక్ గా విధులు నిర్వహిస్తూ సేవలందిస్తున్న సోయం రాములమ్మ పదవి విరమణ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం ఉమ్మడి జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని పదవి విరమణ పొందుతున్న రాములమ్మను శాలువాతో ఘనంగా సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గత ముప్పై ఐదు సంవత్సరాలుగా వంట విభాగంలో కుక్ ఆమె చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఇటువంటి నిబద్ధత కలిగిన వర్కర్లు చాలా అరుదుగా ఉంటారని ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఆయన అన్నారు.

# సమస్యల వలయంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు..

## -డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారు, వసతులు మరిచారు,-సిపిఎం సర్వేలో వెల్లడి..



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి నెలలు గడుస్తున్న ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని,ప్రభుత్వం ఇండ్లు ఇచ్చి వసతులు మరిచారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఫ్రీ కరెంటు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 8వ వార్డు మనుబోతుల చెరువు డబుల్ బెడ్ రూమ్ కాలనీ నందు సమస్యలపై సర్వే నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని అధికారులకి ఎన్నిసార్లు విన్నవించుకున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న వారికి ఫ్రీ కరెంటు ఇవ్వకుండా బిల్లులు కట్టమని అంటున్నారని మనుబోతుల చెరువు కాలనీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రజలు సిపిఎం సర్వే బృందం కు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హడావిడిగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని డబుల్ బెడ్ రూమ్ కాలనీ వద్ద సౌకర్యాలు కల్పించడంలో అధికారులు, ప్రభుత్వం వైఫల్యం చెందారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఫ్రీ కరెంట్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. వీధిలైట్లు లేకపోవడంతో రాత్రిపూట దొంగలు, రౌడీ మూకలు వచ్చి తలుపులు కొట్టి హంగామా సృష్టిస్తున్నారని,భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల చుట్టూ మట్టి పోసి చదును చేయకపోవడం వల్ల వర్షపు నీరు నిలువ ఉండి మురుగు వాసన వచ్చి దోమలు విపరీతంగా పెరిగి విష జ్వరాలు వస్తున్నాయని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఈ బ్లాక్ ముందు రోడ్లు వేయలేదని తక్షణమే రోడ్లు వేయాలని కరెంటు స్తంభాలు వేసి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టిక్ ట్యాంకుల పైన పైపులు విరిగిపోయాయని మూతలు తీసి ఉండడంతో పిల్లలు అందులో పడిపోయే ప్రమాదం పొంచి ఉన్నదని తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వద్ద పారిశుధ్యం చేపట్టి బ్లీచింగ్ దోమల మందు పిచికారి చేయాలని కోరారు. మిషన్ భగీరథ పైపులు వేసి కనెక్షన్లు ఇవ్వలేదని తక్షణమే కనెక్షన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పార్టీ సభ్యులు సక్కుబాయి, నాగమ్మ,చిట్టెమ్మ, సీనమ్మ, భద్రమ్మ, కుమారి, బత్తిని బాలరాజు దేవుడి రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# వ్యవసాయ అధికారుల ఆకస్మిక తనిఖీ





కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

మండలంలోని జక్కేపల్లి పెరికసింగారం ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘాలను కూసుమంచి డివిజన్ సహాయ వ్యవ సాయ సంచాలకులు సతీష్ మండల వ్యవసాయ అధి కారిణి రామడుగు వాణి తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో యూరియా నిల్వలను ఉంచాలని,రైతుల అవసరాలకు అనుగుణంగా ఉదయం 7 గంటల నుండి ఎరువులను పంపిణీ చేయాలని సూచించారు.

ఎరువుల విక్రయాన్ని పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే జరపాలని, రైతు వారీగా యూరియా విక్రయాలను రిజిస్టర్లో నమోదు చేయాలని , రైతులకు కనపడే విధంగా ఎరువుల నిల్వల వివరాలను తెలుపుతూ స్టాక్ బోర్డును ప్రతిరోజూ ప్రదర్శించాలని తెలియజేశారు.ఎరువుల పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్, సొసైటీ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**ఉద్యోగ విరమణ పొందిన వారు**
ఎం.ముత్తయ్య (ASI),డి.లచ్చు (ASI),,డి.మోహనరావు(ARSI) ,కె. సైదయ్య (హెడ్ కానిస్టేబుల్ ),,SD. మన్సూర్ (హెడ్ కానిస్టేబుల్ ),ఎన్.బాలకృష్ణ (AR హెడ్ కానిస్టేబుల్ ),,కె. వెంకయ్య( హెడ్ కానిస్టేబుల్ ), కె. ఆనందరావు (హెడ్ కానిస్టేబుల్ ) ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్ ప్రసాద్ రావు, AR ACP నర్సయ్య, RI కామరాజు, సురేష్, నాగులమీరా, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎల్ ఎస్ సి ఎస్ గోదాములో తనిఖీ చేస్తున్న డి ఏ ఓ పుల్లయ్య

## రైతులందరికీ ఎరువుల అందించాలి డీఏవో పుల్లయ్య



**కల్లూరు సూర్య న్యూస్ జూలై 31 :**
కల్లూరు ప్రాథమిక సహకార కేంద్ర పరపతి సంఘం పరిధిలో ఉన్న రైతులందరికీ ఎరువులు అందించాలని ఎల్ ఎస్ సి ఎస్ అధికారులను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య ఆదేశించారు. గురువారం ఆయన మండల వ్యవసాయ అధికారిని ఎం రూపాతో కలిసి వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎరువుల గోదాములను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సొసైటీ ద్వారా రైతులకు సమృద్ధిగా ఎరువులు అందించే విధంగా చర్యలు తీసుకున్నామని గోదాములో యూరియా, డి ఏ పీ, 20-20, నిల్వలు ఉన్నాయని, రైతులెవరు ఎరువులు లేవని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రైతులు తమ పాసుబుక్కు, ఆధార్ కార్డు ఆధారంగా సొసైటీ వారి ద్వారా టోకెన్లు తీసుకోవాలని తద్వారా ఎరువులు పొందాలని సూచించారు. సొసైటీ అధికారులు,సిబ్బంది పారదర్శకంగా ఎరువులు పంపిణీ చేయాలని అన్నారు. ఎరువులు లేవని ఆందోళన చెందవద్దని, రైతులందరికీ ఎరువులు అందేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దామాల రమేష్, సొసైటీ సిబ్బంది పుల్లారావు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

**- ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరు రామకృష్ణ.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి మండల పరిధిలోని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మండల విద్యాశాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరు రామకృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులకు గత నాలుగు నెలలుగా పెండింగ్ బిల్లులు రాక కిరాణా షాపుల వద్ద మరియు కూరగాయల షాపుల వద్ద మరియు కోడిగుడ్ల షాపుల వద్ద వేలాది రూపాయల అప్పులపాలై ఉన్నారని తక్షణమే ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లులను చెల్లించి వారు ఆదుకోవాలని కోరారు . అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు తెలంగాణ రాష్ట్ర గవర్నమెంటు ఎన్నికల హామీలో భాగంగా మధ్యాహ్నం భోజనం వర్కర్ ఒక్కొక్కరికి పదివేల రూపాయలు వేతనం పెంచుతామని హామీ ఇచ్చి ఉన్నారని తక్షణ హామీని అమలు చేయాలని కోరారు .పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు అనుగుణంగా మెనూ చార్జీలను పత్తి పిల్లవాడికి 25 రూపాయలకు ఇవ్వాలని అలాగే మధ్యాహ్నం భోజనం పథకంకార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి అన్నారు . కార్మికులకు ఈఎస్ఐ.పీఎఫ్. పెన్షన్. ప్రమాద బీమా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సత్తుపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు తెలగారపురామారావు కర్నాటి బసవయ్య. మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు కుంట వెంకమ్మ. మహదేవ లక్ష్మి. ఎస్కే రహిమునిస. పూచి సీత. నాగలక్ష్మి. పొదిలి జయమ్మ. సత్యవతి. కృష్ణవేణి. రాజ్యలక్ష్మి. కనకదుర్గ. జరీనా. శ్రీలక్ష్మి. శ్యామల. నాగేశ్వరమ్మ. సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**




**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో సిపిఐ మండల సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి సర్వే ద్వారా గ్రామాల్లో ప్రజా సమస్యలను తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కరించాలని కార్యకర్తలకు సూచించారు. గత పది ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అండగా ఉండి అర్హులైన వారికి అందే విధంగా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో పొత్తు ధర్మాన్ని పాటిస్తున్నామని, ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తు ధర్మాన్ని కాంగ్రెస్ పార్టీ పాటించకపోతే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సిపిఐ పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో జాప్యం జరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ కార్యకర్తలు తెలుసుకొని ప్రభుత్వ అధికారుల ద్వారా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. తొలిసారిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి లు బోనకల్ మండల కౌన్సిల్ సమావేశానికి వచ్చిన సందర్భంగా రాపల్లి సిపిఐ గ్రామ శాఖ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ నాయకులు తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు ఏనుగు గాంధీ, బత్తినేని నీరజ, ఏనుగు రామకృష్ణ, రోషన్ కుమార్, ఏనుగు రవికుమార్, రాధాకృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**- షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగం పేట, రామంతాపూర్ లలో 1వ తరగతిలోప్రవేశమునకు షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.కమీషనర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, మసబ్ ట్యాంక్, హైదరాబాద్ వారు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగం పేట , రామంతాపూర్ నందు 2025-26 విద్యా సంవత్సరమునకు గాను 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్) నందు అడ్మిషన్ కొరకు ఖమ్మం జిల్లాకు (2) సీటు కేటాయించడం జరిగిందనీ,ఖమ్మం జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్ధినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగం పేట మరియు రామంతాపూర్ లో అడ్మిషన్ కొరకు వివరాలు కింది విధంగా ఉన్నాయి.విద్యార్థి జూన్, 1, 2018 రోజు నుండి మే, 31, 2019 మధ్య పుట్టి ఉండవలెను.దరఖాస్తు ఫారంలుఎస్.సీ అభివృద్ధి శాఖ కార్యాలయం, రూమ్ నెం. 34, సికండ్ ఫ్లోర్, కలెక్టరేట్ సముదాయం, పాలెం, ఖమ్మం నందు లభించును.ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్) హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగం పేట రామంతాపూర్.పూర్తి చేసిన దరఖాస్తులు08, ఆగష్టు 2025 సాయంత్రం 5:00 గంటల లోపుఎస్సీఅభివృద్ధి శాఖ కార్యాలయం, రూమ్ నెం.34, సెకండ్ ఫ్లోర్, కలెక్టరేట్ సముదాయం వి.వి. పాలెం, ఖమ్మం నందు సంబంధిత ధ్రువీకరణ పత్రములు జతచేసి ఉప సంచాలకులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం, ఖమ్మం జిల్లా నందు సమర్పించాలని కోరారు.దరఖాస్తుతో జరవుపరచవలసిన ధ్రువపత్రములు :1) స్థానికత (నివాస )ధ్రువీకరణ పత్రము ( మీ సేవ ద్వారా జారీచేయబడినది )2) పుట్టిన తేది దృవీకరణ పత్రము (మీ. సేవ / మునిసిపల్ కార్పొరేషన్ / ఈసిల్దార్ / మున్సిపల్ బోర్డు ద్వారా జారీచేయబడినది)3) ఆదాయ దృవీకరణ పత్రము (తల్లి దండ్రుల కుటుంబ వార్షిక ఆదాయం రురల్ (ప్రాంతం వారికి రూ. 1,50,000/-మరియు అర్బన్ (ప్రాంతం వారికి రూ. 2,00,000/- మించరాదు . ధ్రువీకరణ పత్రము మీ సేవ ద్వారా జారీచేయబడినది)4) కుల ధ్రువీకరణ పత్రము మీ- సేవ ద్వారా జారీచేయబడినది.5) రేషన్ కార్డు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ ని జతపరచవలెను.హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగం పేట రామంతాపూర్ లలో అడ్మిషన్ కొరకు అర్హత గల విద్యార్థులను ది. 10.08.2025 ని లాటరీ ద్వారా డిస్ట్రిక్ లెవెల్ సెలక్షన్ కమిటీచే ఎంపిక చేయబడును.పూర్తిచేసిన దరఖాస్తులకు పైనీ తెలుపబడిన ధ్రువపత్రములు గెజిటెడ్ అధికారిచే అటెస్టేషన్ చేయించి జతపరిచి సమర్పించాలని కోరారు.

# స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో దంత వైద్య శిబిరం






ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

స్థానిక స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో గురువారం పాఠశాల చిన్నారులకు దంత వైద్య శిబిరం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులకు వారి దంతాలను వైద్యులకు క్షుణ్ణంగా పరిశీలించి దంత సంరక్షణ పట్ల అవగాహన కల్పించారు. స్థానిక మమత దంత వైద్య కళాశాల వైద్యులు పాఠశాల చిన్నారుల పళ్ళు వరుసలను పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అవసరమైన వారికి వైద్యులు చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణులు చిన్నారులకు పలు దంత సలహాలను తెలియ జేశారు. చాక్లెట్లు, రంగురంగుల తినుబండారాలను తినడం వలన దంతాలకు హాని జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం దంతాలను పరిశుభ్రం చేసుకున్న తర్వాతనే ఏవైనా తినాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనపు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శరీర ఆరోగ్యానికి దంత సంరక్షణ కీలకమని తెలిపారు. అందుకే పాఠశాల విద్యార్థులు ప్రతిరోజు దంతాలను సంరక్షించు కోవడంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల దంత సంరక్షణ పట్ల జాగ్రత్తలు పాటించినప్పుడే పిల్లల ఆరోగ్యం ఉత్తమంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతని సుకన్య,ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి ఎలా ఉంది..?

## -పెండింగ్ లో ఉన్న హైవే విస్తరణ పనుల పూర్తికి తీసుకుంటున్న చర్యలేంటి..?
## - ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా ఇచ్చిన కనెక్షన్లు ఎన్ని..?
## - 2020 నుంచి చిన్న పరిశ్రమల మూసివేతకు కారణాలను గుర్తించారా..?



ఢిల్లీ: తెలంగాణతో సహా ఇతర రాష్ట్రాల్లో జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి ఎలా ఉంది? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా.. గురువారం మూడు అంశాలపై ప్రశ్నించారు. జాతీయ రహదారులతో పాటు.. ప్రధానమంత్రి ఉజ్వల యోజన ( పీఎంయువై ) కనెక్షన్లు, సూక్ష్మ మరియు మధ్యస్థ పరిశ్రమల మూసివేతకు కారణాలపై ప్రశ్నించారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే లు వేరువేరుగా లిఖిత పూర్వక సమాధానాలు ఇచ్చారు.లి జాతీయ రహదారులకు సంబంధించి.. సంబంధిత కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సమాధానమిస్తూ.. భారత్ మాల పరియోజనలో భాగంగా.. 2017లో దేశవ్యాప్తంగా 34,800 కి. మీ. జాతీయ రహదారుల నిర్మాణాన్ని రూ. 5.35 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందులో 20,070 కి. మీ ఇప్పటికే నిర్మించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 1,719 కి. మీ. మేరా నిర్మాణాలకు గాను.. 874 కి. మీ. పూర్తయినట్లు చెప్పారు. భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అన్నివోట్లా సకాలంలో పూర్తి చేస్తామని వివరించారు. లి ప్రధానమంత్రి ఉజ్వల యోజన ( పీఎంయువై) పురోగతిపై కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి.. సమాధానమిస్తూ.. పేద వయోజన మహిళలకు డిపాజిట్ రహిత ఎల్ పీ జీ కనెక్షన్లను అందించే లక్ష్యంతో 2016 లో ప్రారంభించామని, 8 కోట్ల కనెక్షన్ల లక్ష్యాన్ని సెప్టెంబర్ లో సాధించామని తెలిపారు. మిగిలిన అర్హులైన పేదల కోసం.. 2021లో చేపట్టిన ఉజ్వల 2.0 ద్వారా 2022 డిసెంబర్ లో 1.60 కోట్ల కనెక్షన్ లక్ష్యాన్ని సాధించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఈ నెల ఒకటో తేదీ నాటి గణాంకల ప్రకారం 10.33 కోట్ల పీఎంయువై కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని మహిళలు కట్టెల పొయ్యిని వీడేలా చేసి, శ్వాసకోశ ఇబ్బందులను దూరం చేసి, వారి జీవితాల్లో ఈ పథకం గణనీయ ప్రభావం చూపిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2019–20 లో 1,48,480 కనెక్షన్లు, ఉజ్వల 2.0 కింద 2023- 24 లో 32,890, ఈ ఏడాది ఇప్పటివరకు 336 కనెక్షన్లు మంజూరు చేసినట్లు వివరించారు. సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే సమాధానం ఇస్తూ... సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ( ఎంఎస్ఎంఈ ) రిజిస్ట్రేషన్ పోర్టల్ 2020లో ప్రారంభమైనట్లు తెలిపారు. పరిశ్రమలు, సంస్థల ద్వారా..దేశ వ్యాప్తంగా 28.49కోట్ల మంది ఉపాధి,ఉద్యోగ అవకాశాలు పొందారని, తెలంగా ణకు సంబంధించి 2020- 21 లో 1.63 లక్షల మంది, 2025 - 26కు సంబంధించి 1.23 లక్షల మంది ఉన్నట్లు గణాంకాలు తెలిపారు. జిడిపిలో ఎగుమతి వాటా 2023 -24 లో 45. 73 శాతం ఉందని, నకిలీ రిజిస్ట్రేషన్, కంపెనీ యజమాని మార్పు.. తదితర కారణాలతో 0.15 శాతం చిన్న తరహా పరిశ్రమలు మూతపడినట్లు వివరించారు.

# జిపిఎస్ టి డబ్ల్యూ గోవింద్రాల పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలంలోని గోవింద్రాల ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలను తహ సిల్దార్ సుధాకర్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రతిభాపా టవాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న టాయిలెట్స్ ను వంటశాలను మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలించారు. పాఠశాల కథలను గదులను పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి చేశా రు. పాఠశాల ఉపాధ్యాయులుతో మాట్లాడుతూ విద్యార్థులు ఉన్న ప్రతిభా వెలికి తీయాలని కోరారు. పాఠశాలలో ఉన్న వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణను ఖండించండి

## - పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్



ఖమ్మం (సూర్య బ్యూరో): ఇజ్రాయిల్ యుద్ధం చేయాలనే కాంక్షను విడనాడాలని పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాధకులు కోరారు. గురువారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాధకులు ఉదయం సమయాన నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇజ్రాయిల్‌దాడుల మూలంగా పాలస్తీనాలోని గాజాలో ప్రజలకు నీరు, ఆహారం, మందులు, నిత్యావసర వస్తువులు అందడం లేదని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రులను సైతం ధ్వంసం చేస్తున్నారని ఇరవై లక్షల మందికి పైగా ప్రజలు దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని వారు తెలిపారు. పాలస్తీనా ప్రజలకు మద్దతుగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు ఈరోజు ఈవిధంగా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాధకులు మంద వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాస్, గంగవరపు వీరభద్రం, కొండమీద వెంకట్, గాదె లక్ష్మీనారాయణ, పాటి శ్రీనివాస్, సత్యేందర్, గ్రానైట్ భాస్కర్, హరిబాబు, దామోదర్ రెడ్డి, శంఖర్, గోళ్ళ రాంబాబు, వెంకటనారాయణ, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి బిల్లు సాధన కోసం 72 గంటల నిరాహారదీక్ష

## -యుపిఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుంటి మంజులారాణి




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

బిసి బిల్లు సాధన కోసం ఆగష్టు 4,5,6,7 తేదీల్లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద 72 గంటల పాటు నిరాహారదీక్ష చేపడుతున్నట్లు యునైటెడ్ ఫూలే ఫ్రంట్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గుంటి మంజులారాణి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోని బిసిలంతా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బిసి బిల్లు కోసం కవిత నేతృత్వంలో అంతా ఐక్యమై ఉద్యమించనున్నట్లు తెలిపారు. కవితక్క పోరాటాల ద్వారానే కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై ఆర్డినెన్స్ తెచ్చినట్లు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింల శాతం ఎంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రంలో బిల్లు తెచ్చి కేంద్రంలో బిజెపితో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కలిసి డ్రామాలాడుతోందన్నారు. బిసిలోని ఉపకులాల వృధ్య తగాదా పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఇంకెన్నాళ్లు బిసిలను మోసం చేయాలని చూస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే 42 శాతం బిల్లును ఆమోదించాలన్నారు. రిజర్వేషన్లు ఇచ్చే వరకూ కవిత అక్క నేతృత్వంలో పోరాడతామన్నారు. రిజర్వేషన్లు ఖరారయ్యాకనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలన్నారు. బిల్లు కోసం జరిగే 72 గంటల పాటు నిరాహారదీక్షల్లో బిసిలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకురాలు ఎం.భారతి, జిల్లా నాయకురాలు గట్టు కరుణ, యూత్ ప్రెసిడెంట్ నాగేందర్, నేతలు ఉదయ్‌కిరణ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 01 ఆగష్టు 2025

# పారదర్శకంగా నిబంధనలకు లోబడి లేఔట్ అనుమతులు జారీ....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ఎఫ్.టి.ఎల్. బఫర్ జోన్ లలో అనుమతులు ఇవ్వరాదు**
**- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పారదర్శకంగా నిబంధనలకు లోబడి లేఔట్ అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు. పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న దరఖాస్తుల ప్రాంతాలను గూగుల్ ఎర్త్ వినియోగిస్తూ కలెక్టర్ గతంలో అక్కడ ఏమైనా నీటి వనరులు ఉన్నాయా వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లేఔట్ అనుమతులు మంజూరు చేసే సమయంలో నియమ, నిబంధనలు క్షేత్ర స్థాయిలో అనుసరించేలా చూడాలని అన్నారు. నిబంధనల మేరకు ఓపెన్ స్పేస్ తప్పని సరిగా లేఔట్ ఏరియాలో ఉండాలని, లేఔట్ లో గ్రీనరీ చెట్ల పెంపకానికి కేటాయింపులు జరగాలని అన్నారు. లేఔట్ కు అప్రోచ్ రోడ్డు, అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. లేఔట్ లో స్ట్రీట్ లైట్స్, సీవరేజి వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, ఫైర్ సేఫ్టీ చర్యలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల లోని నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా రెగ్యులర్ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ లకు డ్రాఫ్ట్ అనుమతులు జారీ చేసిన తర్వాత విద్యుత్ స్తంభాల తరలింపు కోసం ఎన్.పి.డి.సి.ఎల్ డిమాండ్ నోటీస్ అందించాలని, వారం రోజుల వ్యవధిలోగా చెల్లింపులు పూర్తి చేయాలని లేని పక్షంలో డ్రాఫ్ట్ అనుమతులు ఉప సంహరించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ డెవలపర్లు విద్యుత్ స్తంభాల తరలింపుకై చెల్లింపులు చేసిన వారం రోజుల వ్యవధిలోగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలని, దీనిపై ప్రత్యేకంగా ఎన్.పి.డి.సి.ఎల్ ఎస్.ఈ కు లేఖ రాయాలని అన్నారు. విద్యుత్ స్తంభాల తరలింపు ఆలస్యం కావడం వల్ల లేఔట్ తుది అనుమతులు జారీ పెండింగ్ లో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. డి.ఎల్.సి కమిటీ లో ఉన్న ఎస్.ఈ. స్థాయి అధికారులు స్వయంగా ధృవీకరించిన డాక్యుమెంట్స్ మాత్రమే సమావేశానికి తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇక నుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి డి.ఎల్.సి. సమావేశం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, సుడా సిపిఓ., పంచాయతీ రాజ్ ఈ.ఈ. మహేష్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, ఇరిగేషన్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పూనెం లింగన్న స్ఫూర్తితో మరో భూపోరాటం..ఖాసీం

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**




పూనెం లింగన్న స్ఫూర్తితో మరో భూమి పోరాటలను నిర్మించాలని,ఆపరేషన్ కంగార్ కు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వైరా సబ్ డివిజన్ కార్యదర్శి ఎస్కె ఖాసీం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక మండల కేంద్రంలోని లింగన్న ఆరవ వర్ధంతి కార్యక్రమాన్ని గంగయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రానికి పలువురు నాయకులు హాజరై లింగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్కె ఖాసీం మాట్లాడుతూ.. భూమి లేని నిరుపేదలు అటవీ భూములను సాగు చేసుకుంటూ ఎన్నో ఏళ్లుగా జీవిస్తున్నారని కొన్ని గర్ల మండలంలోని ఎల్ఎన్ నగర్ ,కారేపల్లి మండలంలోని ఎర్రబోడు మాణిక్యారం గ్రామంలో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యాలకు రోజు రోజు పెరుగుతున్నాయని హరితహారం పేరుతో సాగు చేసుకున్న పత్తి పంటను ధ్వంసం చేశారని పోడు సాగుదారులపై అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం పోడు సాగుదారులపై తన ప్రతాపం చూపకుండా ఎన్నికల ముందు ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హితవు పలికారు. పేద ప్రజల అభ్యున్నత కోసం పనిచేసిన లింగన్నను రోళ్లగడ్డ అడవిలోబూటకపు ఎన్కౌంటర్ తో ఆయన చ%శీ%పారని గుర్తు చేస్తూ ఆయన ఆశయల సాధనకై మరో భూ పోరాటం చేస్తూ కూడు,గూడు లేని నిరుపేదల లను ఐక్యం చేస్తూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు బానోత్ కిషన్ పఠాన్ కాసింఖాన్ చెల్ల ఉపేందర్ ఆంగోత్ భాషా ఇస్లావత్ కృష్ణ లచ్చున్న తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మరియు తెల్ల రేషన్ కార్డులు అందించిన

**:- ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**




వైరా మండలం, పట్టణం, పరిధిలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, రేషన్ కార్డులను శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గారి చేతుల మీదుగా వైరా మున్సిపాలిటీ 14 వ వార్డు రైతు వేదిక నందు లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడుపుతూ సంక్షేమ పథకాన్ని ప్రతి పేదవాడికి అందించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందంజలో ఉందని అదంతా మనందరి అదృష్టమని ఈనాడు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ఇందిరమ్మ రాజ్యం ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడు పేదల సంక్షేమం కోసం పరితపిస్తుందని తెలియజేసి గురువారం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించటం చాలా ఆనందంగా ఉందని మరొక ఆర్థిక అసలు బాటకు రాష్ట్ర ప్రభుత్వం అనేక బాటలు వేస్తూ అనేక సంక్షేమ పథకాలు అందిస్తూనే ఉంటుందని ఇలాంటి బృహస్కరమైన పథకాలు అందించడం జరుగుతుంది.. రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు వచ్చాక గత ప్రభుత్వం విస్మరించిన ప్రజా సంక్షేమాన్ని ఈనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విద్వాంసకాండగా మార్చి దొరల పాలనను ఈ రాష్ట్రంలో ప్రజలపై రుద్దారు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ఏ ఒక్క పేదవాడికి అందించకుండా 10 ఏళ్ల పాటు కాలయాపన చేసిన గత ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను... ఈ కార్యక్రమంలో అధికారులు, మండల రెవెన్యూ తాసిల్దార్ శ్రీనివాస్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, దర్నా రాజశేఖర్, పణితి శ్రీను, వీరంశెట్టి సీతారాములు, కట్ల నాగరాజు, కట్ల సంతోష్, షేక్ సైదా, యన్నం వెంకట కోటిరెడ్డి, భూక్యా రాముడు, పమ్మి వెంకయ్య, తదితర గార్లు పాల్గొన్నారు....

# వాగ్దానాలు సంగతేమాయే

**-కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో హామీ మేరకు విద్యార్థినులకు స్కూటీ ల పంపిణీ చేపట్టాలి**
**-ఆరు గ్యారంటీ లు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలం,-బీజేపి నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



కాంగ్రెస్ పార్టీ శాసన సభ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీ లను తక్షణం అమలు చేయాలని బిజెపి పార్టీ నాయకులు గుండా ఉపేందర్రెడ్డి తెలంగాణ రాష్ట్ర సర్కార్ను నిలదీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ కేవలం అధికారంలో కి రావటం కొరకు మాత్రమే ఆరు గ్యారంటీ లు నాలుగు వందల హామీలు ఇచ్చినట్లు తెలుస్తోంది. యే ఒక్క హామీని సక్రమంగా అమలు చేయడం లేదు. రైతులకు ఇచ్చిన హామీ లలో రైతూ రుణ మాఫీ, రైతూ భరోసా , రైతు బోనస్ తోపాటు అదనంగా రైతూ కూలీలకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీ మేరకు పన్నెండు వేల రూపాయలు అమలు చేయడం లో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. అదేవిధంగా పింఛన్లు పెంపు, కొత్త పింఛన్ల పంపిణీ, కళ్యాణ లక్ష్మీ లో తులం బంగారం అమలు లో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ చేతులు ఎత్తి వేసింది. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ చార్జీలు పెంచి మోసం చేస్తుంది. సైకిళ్ల పంపిణీ కాదు స్కూటీ ల పంపిణీ చేపట్టాలిమంత్రి విద్యార్థిని లకు శాసన సభ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు విద్యార్థినులకు సైకిళ్ల స్థానంలో స్కూటీల పంపిణీ చేపట్టాలిలక్షా రూపాయల విలువ చేసే స్కూటీ ల పంపిణీ అటకకెక్కించి ,ఏదో నాలుగు ఐదు వేల రూపాయల తో సైకిళ్ల పంపిణీ చేపట్టి మంత్రి చేతులు దులుపుకుంటున్నారు మంత్రి కి చిత్త శుద్ధి ఉంటే తమ నియోజకవర్గంలో ఐన స్కూల్ కాలేజీ విద్యార్థినులకు స్కూటీ ల పంపిణీ చేపట్టి, విద్యార్థినులు తో కలిసి స్కూటీలు నడపాలని కోరుచున్నాము. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు లో అవకతవకలు పైన విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము.

# ఇందిరమ్మ ఇళ్ల పథకంతో సొంతింటి కల సాకారం

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. కోటా రాంబాబు**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదోడి సొంత ఇంటి కల సాకారం అవుతుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. కోటా రాంబాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులతో కలిసి శంకుస్థాపన పనులకు ముగ్గురు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని, లబ్ధిదారులు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు గృహాలను నిర్మించుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని, దశాబ్ద కాలంలో గత ప్రభుత్వం ఒక ఇల్లు కూడా మంజూరు చేయలేకపోయిందని ఎంతో మంది ఆశతో ఇళ్ల కోసం ఎదురు చూసి విసిగిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా కృషి చేస్తుందని తెలిపారు. పేదల ఇంటి కలలను నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, భూక్య భద్రు నాయక్, బంధం తిరుపతిరావు, బోయినపల్లి మురళి, తదితరులు పాల్గొన్నారు.

# పాత మసీదు స్థలంలో షాదీఖానా నిర్మించండి

**-అనుమతి లేకుండా ఇండ్లమధ్య మసీదు ఏర్పాటు ఇబ్బంది**
**-పాత మసీదుకు బదులు అతి సమీపంలోనే నూతన మసీదు నమాజ్ లకు అనుకూలం**
**-విలేకరుల సమావేశంలో బాధితుడు మహమ్మద్ మహబూబ్ అలీ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరం 14వ డివిజన్ లోని గొల్లగూడెం బొడ్రాయి సెంటర్ లో ఇండ్లమధ్య నిర్మించబడిన పాత మసీదు స్థలంలో షాదీఖానా లేదా ఉర్దూ మదర్సా, లేదా కమ్యూనిటీహాల్ నిర్మించి ముస్లిం ప్రజలందరికి ఉపయోగపడేవిధంగా చేయాలని అదే గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్ అలీ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ అలీ మాట్లాడుతూ... పాత మసీదులో నమాజ్ లు చేసుకోవడానికి సరిపడా స్థలంలేక ఇండ్ల మధ్యలో మా ఇంటిని ఆనుకొని ఉండడం వల్ల అసౌకర్యంగా ఉన్నదని భావించి గొల్లగూడెం ముస్లిం పెద్దలు, ముస్లిం ప్రజలు కలిసి అతిసమీపంలోనే కేవలం 150 అడుగుల దూరంలో నూతన మసీదు ఏర్పాటు చేసుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు చేసుకుంటున్నారన్నారు. అదే గ్రామంలో ప్రార్థనల కొరకు మరొక మసీదు కూడా ఉందని తెలిపారు. కానీ సరైన స్థలం లేకపోయినా, ఇండ్లమధ్య ఇబ్బంది ఉంటుందన్నా కూడా పాత మసీదులో అనుమతి



లేకుండానే మసీదు నిర్మాణం చేస్తున్నారు. ఇట్టి విషయం మసీదు కమిటీ, ముస్లిం పెద్దలకు తెలిపామన్నారు. భారీ శబ్దాలు, కొత్త వ్యక్తులు జమాతులుగా పదుల సంఖ్యలో భక్తి ప్రసంగాలు చేస్తుంటారు. వాటి ద్వారా చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని అడిగినందుకు దౌర్జన్యంగా మాట్లాడుతున్నారు, మా విన్నపాన్ని మన్నించడంలేదు, మాకు మనశ్శాంతి లేకుండా పోయిందని చివరికి, పోలీసులు, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్పందన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుని పేరుతో ఇతరులను ఇబ్బంది పెట్టొద్దని వేడుకున్నారు. నిరుపేదలమైన మాకు ఈ ఇల్లు తప్ప వేరే ఇల్లు లేదు, ఇంటిని వదలి వెళ్లి వేరే చోట ఇల్లు కొనుక్కునే స్తోమతలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మసీదు నిర్మించుకోవాలంటే గొల్లగూడెం గ్రామం పక్కనే ఉన్న 72 ఎకరాల్లో వక్ఫ్ బోర్డు స్థలంలో విశాలమైన ప్రదేశంలో కూడా మసీదును నిర్మించుకోవచ్చన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**-గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో పోరుకు సిద్ధం కావాలి**
**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, -పొన్నం వెంకటేశ్వరరావు పిలుపు**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేసి వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.గురువారం నేలకొండపల్లి మండలంలోని బోదులబండ గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కమిటీ మహాసభ కె.వి.రామిరెడ్డి,సరస్వతి, వడ్లమూడి నాగేశ్వరరావు అధ్యక్ష వర్గంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యవసాయ కార్మిక సంఘం జెండాను సీనియర్ నాయకులు కట్టెకోల చిన్న కృష్ణ ఆవిష్కరించారు. అనంతరం మరికంటి సీతారాములు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక సంస్కరణల మూలంగా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు పనులు లేక బ్రతుకు భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ నేపథ్యంలో పనుల స్వభావాలు పూర్తిగా మారిపోవడంతో వ్యవసాయ కూలీలు ఇతర పనుల వైపు వలస పోతున్నారన్నారు. గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయడంలో సరైన వేతనాలు చెల్లించడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. ఫలితంగా అరకొరగా చేపడుతున్న ఉపాధి హామీ పనులతో పాటు చేసిన పనులకు సకాలంలో వేతనాలు రాకపోవడంతో కూలీలు అవస్థలు పడుతున్నారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ఇటీవల నూతన నిబంధనలను చేపట్టిందన్నారు.పనులు చేసే ప్రదేశంలో రెండుపూటలా ఫోటోలు తీయడం,ఖాతాల మార్పిడి, కూలీల ఆధార్ సెల్ఫోన్ కు అనుసంధానం వంటి నిబంధనలతో కూలీల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్ష కార్యదర్శులుగా కె.వి రామిరెడ్డి నంద్ర ప్రసాద్ లతోపాటు 27 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు,డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బషీరుద్దీన్,వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కె.వి.రామిరెడ్డి,నంద్ర ప్రసాద్,కట్టెకోల వెంకన్న పొట్టపింజర వాణి,పెదపాక మల్లేశ్వరరావు,దుగ్గి నరసింహారావు, వడ్లమూడి నాగేశ్వరరావు,రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు, గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య కృష్ణ, గన్యా నాయక్, కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిపిఎస్ టి డబ్ల్యూ గోవింద్రాల పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని గోవింద్రాల ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలను తహసిల్దార్ సుధాకర్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రతిభాపాటవాలను పరిశీలించారు.



విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న టాయిలెట్స్ ను వంటశాలను మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలించారు. పాఠశాల కథలను గదులను పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల ఉపాధ్యాయులుతో మాట్లాడుతూ విద్యార్థులు ఉన్న ప్రతిభా వెలికి తీయాలని కోరారు. పాఠశాలలో ఉన్న వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకు కృషి చేయాలి

**-ఎంపీడీవో యం.యర్రయ్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య సూచించారు.మండల కేంద్రం లోని ఎస్సీ, బీసీ కాలనీ పాఠశాల ప్రమాదకరంగా ఉండటంతో గతేడాది నవంబర్ లో సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ అదనపు కలెక్టర్ పి.శ్రీజ దృష్టి కి తీసుకెళ్లారు. విద్యార్థులకు ప్రమాదం పొంచీ ఉందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. స్పందించి రూ.5 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు పాఠశాల మరమ్మతుల అనంతరం తిరిగి బుధవారం ఎంపీడీఓ చేతుల మీదుగా పున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ స్థాయి విద్య ను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు ,పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, స్కూల్ కాంప్లెక్స్ హెచయం. రమేష్,చినా,ఎం.వీరబాబు, హమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకుడు స్వర్ణ సుబ్బారావు,పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవేశం క్షణికం... నిర్ణయాలు బాధాకరం

**-చిన్న వయసులో తనువు చాలించడం విషాదకరం**
**-హనుమంతరావు చిత్రపటానికి నివాళలర్పించిన సండ్ర**





**ల్లూరు,జులై31(సూర్య న్యూస్):**
నేటితరం యువత అసలు ఒత్తిడి ఎదుర్కోలేకపోతుందని ,ఏమాత్రం ఇబ్బంది వచ్చినా ఆత్మహత్యలకు పాల్పడుతుందని సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు సండ్ర వెంకటవీరయ్య అన్నారు. వివరాల్లోకెళ్తే కల్లూరు మండలం తాళ్లూరు గ్రామంలో చిన్న వయస్సు లోనే క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడి తనువు చాలించిన మట్టా హనుమంతరావు నివాస గృహానికి గురువారం సండ్ర వెంకట వీరయ్య వెళ్లి మృతుడు హనుమంతరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్య చిన్నదా,పెద్దదా.. ఎలా పరిష్కరించుకోవాలని కనీసం ఆలోచించకుండా విషాదకర నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం హనుమంతరావు కుటుంబ సభ్యులను పరామర్శించి,తన వంతు ఆర్థిక సహాయం అందించి,అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కల్లూరు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, పోచారం సొసైటీ చైర్మన్ నర్వనేని అంజయ్య,నర్వనేని ప్రసాద్, వంగల హనుమంతరావు,రాజులపాటి లక్ష్మయ్య,రాజులపాటి కొండ, నాయుడు లక్ష్మీనారాయణ, నాయుడు వెంకటేశ్వర్లు, నాయుడు కిరణ్ గ్రామస్తులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 01 ఆగష్టు 2025

# 31 7 2025 ఖమ్మం కార్మికులకు కనీస వేతనం 26000 కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని టి యు సి ఐ భారీ ప్రదర్శన



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుంచి మయూరి సెంటర్, బస్టాండ్ మీదగా, వైరా రోడ్, జెడ్పీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు, అనంతరం జడ్పీ సెంటర్ లో( అంబేద్కర్ సెంటర్లో) టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో టియుసిఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) లిరాష్ట్ర ఉపాధ్యక్షులు జి రామయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జిల్లాలో సంఘటిత అసంఘటిత కార్మికులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని సకాలంలో జీతాలు లేక నెలల తరబడి జీతాలు పెండింగ్లో పెట్టడం తీవ్ర ఇబ్బందిని కలిగిస్తుందని గత ప్రభుత్వాలు పై గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా కార్మికులను వారి కుటుంబాలను మానసిక వేదన గురి చేస్తున్నారని దీనివల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వారి జీతాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు వారికి వెంటనే ఈఎస్ఐ పిఎఫ్ తదితర చెల్లింపులు గురించి కార్మికుల అడిగితే పనిలో నుండి తొలగిస్తామని బెదిరించడం దుర్మార్గమైన చర్య అని వారు విమర్శించారు ముఖ్యంగా సింగరేణి హాస్పిటల్ ప్రభుత్వ సంస్థలు యూనివర్సిటీలలో మున్సిపాల్లలో గ్రామపంచాయతీలలో కేజీబీలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి సామాజిక భద్రత కల్పించాలని ఆటో హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం పని గంటల పెంపు జీవో 282 ను తక్షణమే రద్దు చేయాలని నాలుగు లేబర్ కోళ్లను రాష్ట్ర అసెంబ్లీలో వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని కనీస పెన్షన్ 9000 చెల్లించాలని వారి డిమాండ్ చేశారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ విధానాన్ని రద్దుచేసి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా వలస కార్మికుల చట్టాన్ని అమలు చేసి వలస కార్మికులకు రక్షణ కల్పించాలని స్కీం వర్కర్స్ అయినా ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, కార్మికులకు జీతాలు పెంచాలని సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణ నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు, ఇంకా ఈసభలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శిలు, ఆవుల అశోక్, పీ. రామదాస్, జిల్లా కోశాధికారి ఈ శరత్, జిల్లా నాయకులు ఎస్కే లాల్ మియా మాట్లాడుతూ ఆటో అండ్ మోటార్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి 12,000 ఇస్తానని హామీని తక్షణమే అమలు చేయాలని భవన ఇతర నిర్మాణ రంగా కార్మికులకు పథకాలు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడాన్ని విరమించుకోవాలని మిషన్ భగీరథ, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మరియు మున్సిపల్ గ్రామపంచాయతీ ఉద్యోగులకు పిఆర్సి నివేదిక ప్రకారం మినిమం బేసిక్ ని నిర్ణయించాలని హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని వారు కోరారు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోడీ ప్రభుత్వం కార్మికులపై సవతి తల్లి ప్రేమను వలకబోస్తున్నారే తప్ప కార్మికులు పోరాడి సాధించుకున్న సమ్మె హక్కును పని గంటల హక్కును కోల్పోయే విధంగా చట్టాలను యజమానులకు అనుకూలంగా తీసుకురావడం దుర్మార్గమైన చర్యని వీటిని వెంటనే విరమించుకోకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారి హెచ్చరించారు అనంతరం ప్రతినిధి బృందం డిఆర్ఓకి మరియు డిప్యూటీ లేబర్ కమిషనర్ కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో %ఖఇ×% జిల్లా నాయకులు, కే పుల్లారావు, ములకలపల్లి లక్ష్మీనారాయణ, గోసు పుల్లయ్య, పేరబోయిన వెంకన్న , గవర్నమెంట్ హాస్పిటల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంబేద్కర్ అశోక్, పాపారావు, కేజీబీవీ యూనియన్ జిల్లా నాయకులు మధుర, కృష్ణవేణి, హమాలీ యూనియన్ జిల్లా నాయకులు బి రమేష్, జె. రాంబాబు, మున్సిపల్ యూనియన్ నాయకులు దున్న గురవయ్య, కిన్నెర నారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు గొడుగు విజయ్, పెదపాక వెంకన్న, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు అమరపుడి అప్పారావు, మీగడ సైదులు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్, ఎడ్లపల్లి ఉపేందర్, తదితరులు ప్రదర్శనకు నాయకత్వం వహించారు........

## చేపల వేటకు వెళ్లి ముగ్గురు మృత్యువాత.

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని బంజర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడ్డారు. గురువారం స్థానికులు తెలిపిన వివరాలు మేరకు బంజర గ్రామానికి చెందిన బాధావత్ రాజు, భూక్యా కోటి, సాయి, ఈ ముగ్గురు చేపలు పట్టేందుకు మీనవోలు బ్రిడ్జి వద్ద ఉన్న కట్లేరుకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఎరుపాలెం తహశీల్దార్ మన్నె.ఉషా శారద, ఎస్సై.రమేష్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని బంధువులు తో మాట్లాడారు. ఖమ్మం నుంచి వచ్చిన ఎన్.డి.ఆర్.ఎఫ్ టీమ్ గాలింపు చర్యలు చేపట్టారు.

## గడపగడపకి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



లినూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి స్థానిక 46వ డివిజన్ పరిధిలోని సారధి నగర్ లోని లబ్దిదారులకు ప్రభుత్వ చౌక దుకాణం రేషన్ షాప్ నెంబర్ 50 నందు నూతన రేషన్ కార్డులను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రితుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారం ఈరోజు డివిజన్ పరిధిలోని అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందించడం జరిగిందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజల అవసరాల కు అనుగుణంగా ప్రజారంజకమైన పరిపాలన కొనసాగుతుందని అందులో భాగంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్నటువంటి సమస్యను తీరుస్తూ నూతన రేషన్ కార్డులు అందించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ప్రతినెల ప్రతి వ్యక్తికి 6 కిలోల బియ్యం రేషన్ షాపుల ద్వారా అందుతుందని, సన్న బియ్యం అందించిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అభిప్రాయపడ్డారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర %వాదీజ% అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు ఏమ్మ రామకృష్ణ, దండా శివరాం, మైస పృధ్వి, నిరంజన్ నాయక్, రేషన్ డీలర్ హైమావతి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### కొమురం భీం యూత్ కమిటీ డిమాండ్.

**ఏనుకూరు,సూర్య మేజర్ న్యూస్ :**



భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు పై లంబాడీలు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని కొమరం భీమ్ యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. ఏన్కూర్లో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని వలస లంబాడీలను బంజారాలను వెంటనే ఎస్టి హెూదా నుంచి తొలగించాలని కొమరం భీమ్ యూత్ కమిటీ సభ్యులు డిమాండ్.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ని లంబాడి, సుగాలి మరియు బంజారాలకు ఇవ్వబడిన షెడ్యూల్ తెగ ఎస్టి హెూదాపై ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు సుప్రీంకోర్టును ఆశ్రయించడం తప్పేంటి అని వారు ప్రశ్నించారు. సీతక్కకు మంత్రి పదవి ఇవ్వడం ఓర్చుకోలేని లంబాడీలు ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఆదివాసి ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఒక ఆదివాసి బిడ్డగా,ప్రజాప్రతినిధిగా ఆదివాసీల తరపున మరియు ఆధార్ సొసైటీ మెంబర్గా సుప్రీంకోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చిన పద్ధతి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 నిబంధనలను ఉల్లంఘించడమే అన్నారు. ఈ కార్యక్రమం ఏన్కూర్ మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, నాచారం మాజీ సర్పంచ్ వర్స రాంబాబు,గంగులనాచారం మాజీ సర్పంచ్ వర్స మల్లేష్, ఆదివాసి పెద్దలు బండ వెంకటేశ్వర్లు, సున్నం నర్సింహా రావు, ఆదివాసి సంక్షేమ పరిషత్, ఖమ్మం జిల్లా నాయకులు వర్స నాగరాజు, బండ కృష్ణ, బొర్ర నాగేశ్వరావు, మడకం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మంత్రి పొంగులేటి గృహప్రవేశం





**కల్లూరు జులై31(సూర్య న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వగ్రామం నారాయణపురం గ్రామంలో నూతన గృహప్రవేశం గురువారం ఉదయం వైభవంగా జరిగింది. ఈ పావన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి సతీమణి మాధురి, సోదరుడు ప్రసాదరెడ్డి, సోదరుడి భార్య శ్రీలక్ష్మి,పొంగులేటి అక్కా,బావ,మేనకోడలు, బంధువులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబసభ్యుల సమక్షంలో ఈ శుభకార్యం ఆహ్లాదంగా సాగింది.

# గిరిజన పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి



జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి

**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) –** విద్యా సౌకర్యానికి నోచుకోని గిరిజన పేద విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి కోరారు. పాల్వంచ మండలంలోని బంగ్రుగొండ పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో గల కోయగట్టు గ్రామం కు మంజూరైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన ప్రారంభోత్సవం చేశారు. ముందుగా గిరిజన గ్రామస్తులు మేళ తాళాలతో విద్యాశాఖ అధికారితో పాటు ఆయనతో వచ్చిన అధికారులందరిని ఘనస్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్డులో ఏర్పాటు చేసిన పాఠశాలకు ఆయన ప్రారంభోత్సవం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు పాఠశాల లేక విద్యార్థులు ఇతర ప్రాంతాలకు పోలేని పరిస్థితిని దృశ్య దీన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నూతనంగా కొత్త పాఠశాలను మంజూరు చేయడం జరిగిందని దీన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరినీ కూడా పాఠశాలకు పంపించేందుకు చొరవ చూపాలని అన్నారు. విద్యార్థులందరికీ రెండు జతల యూనిఫాం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను అందించడమే కాకుండా మధ్యాహ్న భోజనాన్ని కూడా అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థులకు కావాల్సిన వసతులు అన్ని కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ సైదులు మాట్లాడుతూ గ్రామంలో చదువు రాని వారందరికి కూడా కొద్ది రోజుల్లో వయోజన విద్య చెప్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని దీనికి గాను చదువుకొని వారి లిస్ట్ త్వరగా తయారుచేసి తమకు అందించవలసిందిగా సంబంధిత సీఆర్పీ ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరా చారి పదవి విరమణను పురస్కరించుకొని ఆయనను మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్లు షేక్ సైదులు, సతీష్ కుమార్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజు, శేఖర్, ఎంఈఓ శ్రీరామ్మూర్తి, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్, సిఆర్పి శ్రీనివాస్, ఉపాధ్యాయులు భూక్యా శ్రీనివాస్, భిక్షం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహన ప్రమాదంలో వ్యక్తి మృతి




**అశ్వారావుపేట టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని ఉట్లపల్లి గ్రామ శివారులో తిమ్మాపురం సమీపంలో మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ద్విచక్ర వాహనం పై నుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. మృతుడి వివరాలు సన్నేపల్లి సుబ్బారావు రామచంద్రపురం గ్రామం కుక్కునూరు మండలం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా తెలియజేశారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట మండలం, కొత్తమామిళ్ల వారి గూడెం గ్రామ శివారులో విశ్వసనీయమైన సంచారంతో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను ఎస్సై యయాతి రాజు అదుపులోకి తీసుకున్నారు. సంఘటన స్థలంలో 52 పేకముక్కలు, రూ 20,100 నగదు స్వాధీన పరుచుకున్నట్లు తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగాలి

కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**లక్ష్మీదేవి పల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని రేగళ్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు,శుభ్రత, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్నటువంటి ఆపరేషన్ గది, లేబర్ రూమును కలెక్టర్ పరిశీలించి ఆపరేషన్ గదిలో మందులు నిల్వ ఉండటాన్ని గమనించి ఇక్కడ ఎందుకు నిల్వ చేశారు, ఆపరేషన్ థియేటర్ ఉపయోగిస్తున్నారా లేదా అని వైద్యులను ప్రశ్నించారు. వైద్యులు మూడు నెలలకు సంబంధించి మందులను ముందుగా నిల్వ చేసినట్లు తగిన ప్రదేశం లేక ఇక్కడ నిల్వ చేసినట్లు వివరించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకం పెరగాలి అని పేర్కొన్నారు.ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలందించాలంటే వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తమ విధుల్లో నిబద్ధతతో, సమయపాలన పాటిస్తూ సేవలందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో రోగుల కోసం అవసరమైన రక్తపరీక్షలు, సీజనల్ వ్యాధుల నివారణకు మందుల సరఫరా, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.వర్షాకాలం నేపథ్యంలో దోమల వల్ల వ్యాపించే వ్యాధులు ఎక్కువగా ఉన్నందున తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజల ఆరోగ్యం సంరక్షణలో ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకమని అన్నారు. ఆసుపత్రి రికార్డుల నిర్వహణ, వైద్య సేవల నాణ్యత పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సిబ్బందికి సూచించారు.ఆస్పత్రి ఆవరణలో నాటిన మునగ, కరివేపాకు, ఉసిరి చెట్లను కలెక్టర్ పరిశీలించి ఇంకా మిగతా ఖాళీ ప్రదేశంలో కూడా ఈ మొక్కలను నాటాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలో పాల్వంచకు సముచిత స్థానం

స్థానిక సమరంలో సత్తాచాటుతాం

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట కేంద్రంగా జూలై 26, 27 తేదీలలో జరిగిన సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలు ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా కమిటీలో పాల్వంచకు సముచిత స్థానం దక్కినట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం తెలిపారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగిన ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా పాల్వంచ నుండి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ముత్యాల విశ్వనాథం, ఉప్పుశెట్టి రాహుల్, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కౌన్సిల్ సభ్యులుగా బండి నాగేశ్వరరావు, గుండాల నాగరాజు, డీ సుధాకర్, వీ పద్మజ, వరక అజిత్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నిమ్మల రాంబాబు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో పాల్వంచ కేంద్రంగా కేటీపీఎస్ లో 800 మెగావాట్ల నూతన స్టేజీలను ఏర్పాటు చెయ్యాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఎరువుల కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని, పాల్వంచ మున్సిపాలిటీకి కార్పొరేషన్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కాలుష్య ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పట్టణ ప్రాంతంలో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తింపచేయాలని, స్పాంజ్ ఐరన్ కర్మాగారాన్ని ఉత్పత్తిలోకి తీసుకురావాలని, పాల్వంచ కేంద్రంగా ఆటోనగర్ ఏర్పాటు చేయాలని తదితర 49 తీర్మానాలు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. మహాసభల స్ఫూర్తితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూనే రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని తెలిపారు. పాల్వంచ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకొని వెళ్ళి శాశ్వత పరిష్కారం చూయించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బండి నాగేశ్వరరావు, గుండాల నాగరాజు, డీ సుధాకర్, వీ పద్మజ, వరక అజిత్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నిమ్మల రాంబాబు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు..

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో కుక్ గా విధులు నిర్వహిస్తూ గురువారం పదవి విరమణ పొందిన సోయం రాములమ్మ పదవి విరమణ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ పదవి విరమణ అనేది ఉద్యోగులలో సహజమని విధులు నిర్వహించినంత కాలం ఉద్యోగంలో ఎటువంటి సేవ చేసాం అనేది ముఖ్యమని ఆయన అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న సోయం రాములమ్మ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే పదో తరగతి ఉత్తీర్ణతలో నూటికి నూరు శాతం మార్కులు సాధించి బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు దక్కించుకున్న ఇర్ప కావ్యాను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, జురిడేషన్ అధికారి చంద్రమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి శారద,వార్డెన్ నాగమణి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి





### న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని చర్ల కు చెందిన న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. గురువారం చర్ల మండలం లింగాపురం పాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సంతోష్ కుమార్ మిత్ర బృందం తరపున నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యాశాఖ అధికారి పరిటాల రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ విద్యనభ్యసించిన పాఠశాలకు తన వంతు సేవలందించాలనే తపనతో ఇతోధికంగా వితరణను అందించిన సంతోష్ కుమార్ అభినందనీయుడన్నారు. న్యాయవాదిగా పనిచేస్తూ తన మిత్రుల సహకారంతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, బ్యాగులు చెప్పులు తదితర వస్తువులను అందిస్తున్న సంతోష్ కుమార్ మరెందరికో స్ఫూర్తి దాయకమన్నారు. దాత సంతోష్ కుమార్ మాట్లాడుతూ తాను ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి వరకు ఈ పాఠశాలలోనే చదువుకున్నానని ,ఈ పాఠశాలలో గురువులు నేర్పిన విద్యాబుద్ధులు, క్రమశిక్షణ వల్లనే న్యాయవాదిగా సమాజంలో గౌరవ మర్యాదలు పొందుతున్నానన్నారు. తనతో పాటు న్యాయ విద్య చదువుకున్న మిత్రులందరూ కలసి లింగాపురం పాడు ప్రాథమికోన్నత పాఠశాలను దత్తత తీసుకుంటున్నామని ప్రకటించారు. పాఠశాలకు సంబంధించిన అవసరాలను తమ శక్తి మేర తీరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారువిద్యార్థులకు వితరణ అందించిన న్యాయవాది సంతోష్ కుమార్ ను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు, గ్రామ పెద్దలు సాధం లోకనాథం, సాధం దామోదర బాబు, వనవాసి కళ్యాణ పరిషత్ బాధ్యులు పెద్దాడ ఆశాలత, కాకర్ల సత్యేంద్ర కుమార్, ఏ ఏ టి సి చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెండ బోయిన సర్వేశ్వరరావు, ఉపాధ్యాయులు పున్నం వెంకటరమణ, చిడెం హిమగిరి బాబు, తుర్రం జలంధర్, శ్రీలక్ష్మి,గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు ఆహ్వానం

### ఆహ్వానం అందించిన ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, ఐ టీడీఏ పీవో బి, రాహుల్



**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్) -** తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 9న భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి రావాలని తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మాత్యులు మల్లు బట్టి విక్రమార్క ను, గురువారం హైదరాబాదు లో ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం ఛాంబర్ లో ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తో ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ క్రమంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆహ్వాన పత్రికతో పాటు గిరిజన మ్యూజియంకు సంబంధించిన బుక్ లెట్, ఉద్దీపకం వర్క్ బుక్-2, కెరీర్ గైడెన్స్ బుక్లెట్లను ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆవిష్కరించారు.. అనంతరం, డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, గిరిజన విద్యాసంస్థల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన నేపథ్యంలో పిల్లలు వెనుకబడి పోకుండా ఉండేందుకు భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో గిరిజన బాలబాలికల ఉజ్వల భవిష్యత్తుకు భద్రాచలం పిఓ రాహుల్ ఉద్దీపకం వర్క్ బుక్-1 అందుబాటులోకి తెచ్చి సత్ఫలితాలు పొందారని, అలాగే ఈ సంవత్సరం చిన్న తరగతునుండే కాక పై తరగతి వరకు గిరిజన విద్యార్థులు విద్యాభ్యాసం బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్-2 ప్రవేశపెట్టి విద్యార్థిని విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగు పడటానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన అన్నారు. అలాగే పదవ తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో వారు అనుకున్నది సాధించడానికి కెరిర్ గైడెన్స్ పరంగా ప్రతి పాఠశాలల్లో వివిధ శాఖల అధికారుల అనుభవాలతో అవగాహన కల్పించడం చాలా సంతోషకరమని, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ గిరిజన విద్యార్థులపై అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు గుర్తింపు రావడంతో రాష్ట్రంలో ఉన్న అన్ని ఐటీడీఏలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన భద్రాచలం నుండి ఢిల్లీ వరకు పేరు వచ్చిందని, గిరిజన సంక్షేమ శాఖ సంకల్పించడంతో ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు నేటితరం గిరిజన యువతి యువకులు గిరిజన విద్యార్థినీ విద్యార్థులు తెలుసుకుని ఆచరించే విధంగా గిరిజన మ్యూజియం ఏర్పాటు చేసి భద్రాచలం ఐటిడిఏ పేరును ఖండాంతరాలకు వ్యాపించే విధంగా ప్రయత్నించడం ఆయనకు గిరిజనులపై ఉన్న ప్రేమ అనురాగాలు భక్తి భావాలు ఆయన చేస్తున్న కృషికి నిదర్శనం అని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు మేదరమెట్ల మృతి పట్ల సంతాపం తెలిపిన వనమా

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** పట్టణంలోని సీతారాంపట్నం లోని సీనియర్ నాయకులు మేదరమెట్ల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు మేదరమెట్ల స్వగృహానికి వెళ్ళి ఆయన భౌతికకాయాన్నీ సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వనమా వెంట బి ఆర్ ఎస్ వి కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల మధుచంద్,పాల్వంచ బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్,కనగాల బాలకృష్ణ,డిష్ నాయుడు, చందు నాయక్,ధనుగురి రామకృష్ణ, ఏనుగుల శ్రీను, దాసరి నాగేశ్వరరావు, ముత్యాల రమణమూర్తి, నామ నవీన్, కంచర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.



# లింగన్న అమరత్వం స్ఫూర్తితో పోరాడుదాం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** లింగన్న అమరత్వం స్ఫూర్తితో పోరాడుదాం అని సిపిఐ ఎంఎల్ న్యూ డ్రామోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు , ఎఐ కెయంఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్జా , ఐఎఫ్టియు ఏరియా కార్యదర్శి డి ప్రసాద్ అన్నారు. గురువారం సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, అజ్ఞాత దళ కమాండర్ పూనెం లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు గుండాల మండలం రోల్లగడ్డ అడవుల్లో లింగన్న ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత కిరాతకంగా చుట్టుముట్టి పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ పేరిట కాల్చి చంపారని అన్నారు. లింగన్న విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని అన్నారు. లింగన్న కూడు, గూడు ,నీడ లేని పేదలని ఐక్యం చేసి, భూమి లేని పేదలకు భూమి పంచాడని, ఎన్నో గ్రామాలను నిర్మాణం చేశాడని, ఆ క్రమంలోనే దోపిడిదారులు పెట్టుబడిదారులపై పోరాటం నేర్పాడని, పార్టీ నిబంధనలకు కట్టుబడి నిర్మాణం చేసి ప్రజలని ప్రతిఘటన పోరాటం వైపు మళ్ళించాడని అన్నారు. ఎల్లన్న, బాటన్న, దొరన్న, కాచనపల్లి అమరవీరుల పోరాట వారసత్వంతో పోరాటం చేశాడని వారు అన్నారు. లింగన్నను పట్టుకొని పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉన్నప్పటికీ చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపారని అన్నారు. అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను లింగన్న ప్రతిఘటించాడని హరితహారం పేరుతో పేదలు సాగు చేసుకుంటున్న భూములను లాక్కుంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాడని అందుకే లింగన్న పై నాటి కెసిఆర్ ప్రభుత్వం కక్షగట్టి బూటకపు ఎన్కౌంటర్ పేరిట హత్య చేసిందని పేర్కొన్నారు. నేడు బిజెపి ప్రభుత్వంకేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చి దేశ సంపదను లూటీ చేస్తుందని 3200 ఎకరాల అడవిని ఆదానికి కట్టబెట్టడం కోసం ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసీలను, నక్సలైట్లను అత్యంత క్రూరంగా హత్యలు చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ పరం చేశారని దుయ్యబట్టారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తూ, పేద ప్రజలపై నిత్యవసర ధరలు పెంచి పన్నుల భారం వేస్తుందని అన్నారు. ఈ విధానాలపై లింగన్న అందించిన పోరాట స్ఫూర్తితో ప్రజల ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు తోటకూరి సతీష్, భూక్యా నర్సింగ్, గూగులోతు రామచంద్ , నోముల నరేందర్, బిక్య , బాలు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో ముమ్మరంగా వాహన తనిఖీలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రమైన బోడు క్రాస్ రోడ్ సెంటర్లో గురువారం పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరంగా నిర్వహించారు. మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సోమవారం నుంచి మొదలుకావడంతో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహన తనిఖీలు చేపట్టారు. ప్రధాన రహదారి అయినా కొత్తగూడెం ఇల్లెందు మార్గమధ్యలో టేకులపల్లి బోడు క్రాస్రోడ్ లో పోలీసులు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మావోయిస్టులు తమ ఉనికి కోసం ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయాలనే లక్ష్యంతో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అనుమానితులపైనా పోలీసులు నిఘా పెట్టారు. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడారు. అపరిచిత వ్యక్తులకు ఎవరూ ఆశ్రయం కల్పించరాదని, అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తున్నట్టు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్ పి చంద్రభాను, టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లగడపాటి వీరయ్యకు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని గానుగపాడు గ్రామపంచాయతీ అన్నారం తండాకు చెందిన లగడపాటి వీరయ్య (78) బుధవారం అర్ధరాత్రి గుండెపోటుకు గురై మృతి చెందారు. వీరయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు అన్నారం తండా గ్రామానికి వీరయ్య భౌతికాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారిలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, బిఆర్ఎస్ నేత చీదెళ్ళ పవన్ కుమార్, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు సంకా శంకర్, లగడపాటి రంగారావు, బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కేలోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామస్తులు ఇస్లావత్ జగన్, ఇస్లావత్ భగనా, భుక్యా మూర్తి, సునావత్ బాలు, సునావత్ బీంజా, గుగులోతు కృష్ణ, బాబు లాలు, ఆయన భౌతికయని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని జిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎం మోహన్ రావు అన్నారు. గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసిన తెలుగు సీనియర్ ఉపాధ్యాయులు మంద బాబురావు పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సంబంధించిన మాట్లాడారు. విధి నిర్వహణలో భాగంగామండల కేంద్రంలో పనిచేసి విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మసూద్ అలీ, రంగారావు, సురేష్, చందర్ సింగ్, స్వరూప, రాణి, సీతమ్మ, భారతి, పద్మావతి, పుష్పావతి, రంజితాదేవి, శేఖర్, శేషగిరి, కోటేశ్వరరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా ఈజీఎస్ సామజిక తనిఖీ నిర్వహణ






టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం 36 గ్రామ పంచాయతీ లలో 2024- 25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఈజీఎస్ పనులపై నిర్వహించిన 16 వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. రవి నిర్వహించారు. పనులు సక్రమంగా జరిగాయో లేదో తనిఖీ బృందం వివరించారు. కొన్ని పనుల్లో అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. మండలంలో 667 పనులు జరగగా, రూ. 9.73 కోట్లు ఖర్చు అయ్యాయి. ఈ ప్రజా వేదికలో 123000 రికవరీ,54000 పెనాల్టీలు వేధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్టేట్ సాట్ డైరెక్టర్ నిర్మల, ఎస్టియం వేణు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేశ్వరి, డిస్ట్రిక్ విజిలెన్స్ ఆఫీసర్ రమణ, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ అనూష, స్టేట్ రిసోర్స్ పర్సన్ లు రాజశేఖర్, సుశీల, క్వాలిటీ కంట్రోల్ అధికారి అనిల్, అదనపు కార్యక్రమాధికారి కాలంగి శ్రీనివాస్, ఈసి తిరుపతయ్య, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, ఉపాధి వేతన దారులు, గ్రామస్తులు, మేటులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





**ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**లబ్ధిదారులకు రేషన్ కార్డులు,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**దేశంలో సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పేర్కొన్నారు.మండలంలోని వెంగన్నపాలెం గ్రామంలో గురువారం లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన,నూతన రేషన్ కార్డులు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొన్నారు.గ్రామంలో 13 నూతన రేషన్ కార్డులు, 23 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ సమయంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో ముందున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిరంతర కృషిని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ప్రతి ఇంటికి 2 వందల యూనిట్ల లోపు ఉచిత కరెంటును, రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు భీమా వంటి పథకాలను అమలు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం ఘనమైనదిగా పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అందించనటువంటి సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నియోజకవర్గంలో నిరుపేదలైన వారికి 3500 ఇళ్లను మంజూరు చేయించి పేదల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను నెరవేర్చేందుకు రూ 5 లక్షలను అందిస్తున్నామని పేర్కొన్నారు. వెంకన్నపాలెం గ్రామంలో 32 మందికి ఈరమ్మ ఇండ్లను మంజూరు చేశామని,ఈ పథకంలో ఇళ్ల నిర్మాణం చేపట్టిన మండల లబ్ధిదారులకు ఇసుకను ఉచితంగా అందించబోతున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు.పేదలకు ఇళ్లు ఇస్తామని హామీలిచ్చి వారిని వంచనకు గురి చేశారని పేర్కొన్నారు.కెసిఆర్ 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డులు మంజూరు చేయకుండా పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా చేశారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ కల సాకారమైందని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, తహశీల్దార్ టి శ్రీనివాస్, ఆర్ఐ ఆదినారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంచర్ల హరీష్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు రొకటి సురేష్,లేళ్ల గోపాలరెడ్డి, దుద్దుకూరి నరసింహారావు, సుమంత్,ధారావత్ రాంబాబు,లచ్చు నాయక్,సిరంసెట్టి నరసింహారావు, గుంటక నరసింహారావు, మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల అస్వస్థత

**సమగ్ర విచారణ చేపట్టాలి**

**30 మంది విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల అస్వస్థత కారణాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. కలుషిత నీరు త్రాగి, కలుషిత ఆహారం తిని 30 మంది విద్యార్థులు అస్వస్థకు గురైన విషయం తెలుసుకొని ఏఐఎస్ఎఫ్ బృందం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను గురువారం సందర్శించి విద్యార్థులను, అధ్యాపకులను, వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ ప్రభుత్వ పర్యవేక్షణ లోపానికి నిదర్శనమే విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటనని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ చేపట్టి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం నుండి రక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలపై దృష్టి సారించి పర్యవేక్షించాలని లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన, రాజ్ కమల్, శ్రీకాంత్, మహేష్, రవి, వెంకటేష్, సునీల్, యోగి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ ఓపెన్ డిగ్రీ అండ్ పిజి మంజూరు

లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)– శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎస్ డి ఎల్ సి కాకతీయ యూనివర్సిటీ ఓపెన్ డిగ్రీ అండ్ పిజి మంజూరైనదని ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్థులు డిగ్రీలో గాని పీజీలో గాని అడ్మిషన్ కాగలరని కోరారు. డిగ్రీ లో బిఏ, బీకాం, బీఎస్సీ, బి జెడ్ సి ఫీజీలో ఏమి తెలుగు ఎకనామిక్స్ హిస్టరీ కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణచంద్రరావు ఫోన్ నెంబర్ 9951108444 సంప్రదించాలని కోరారు.

# సింగరేణి ఓసి లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు డిమాండ్**

**సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి**

**పెనగడప సీఐటీయూ గ్రామ మహాసభ లో నూతన కమిటి ఎన్నిక**





**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) –** సింగరేణి ఓసీలో త్వరలోనే ప్రారంభం కానున్న ఓబీ పనులలో స్థానికులకే మొదటి ప్రార్ధన ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సిఎస్ ఆర్ పాలసీ కింద నిబంధనల ప్రకారం కంపెనీ చట్టం ప్రకారం 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చే విధంగా అవకాశాలున్నప్పటికీ మధ్య దళారులతో సౌదా కంపెనీ వారు గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని సౌదా కంపెనీని డిమాండ్ చేశారు. ఓసి పనుల్లో శ్రమకు తగ్గ ఫలితం ఇచ్చే విధంగా వేతనాలు పెంచి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి పనులు జరుగుతున్న క్రమంలో బాంబ్ బ్లాస్టింగ్ చేస్తున్నప్పుడు స్థానికంగా ఉన్న ఇల్లు పగుళ్లు వచ్చి ఇంట్లో నివాసం ఉంటున్న ప్రజలపై పెచ్చులు పడి ప్రమాదం వాటిల్లుతున్నాయన్నారు. వాటన్నిటికీ మరమ్మత్తులు చేపించి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి అట్టి గ్రామాలను అభివృద్ధి చేయాలని మధు డిమాండ్ చేశారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంలో అవకతవకలు జరిగితే చూస్తూ ఊరుకోమని స్థానిక యువకుల్ని ఏకం చేసి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, సిఐటి నాయకులు ప్రమోద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లింగన్న 6వ వర్ధంతి సభ




**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని గుట్ట గూడెం గ్రామంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు లింగన్న 6వ వర్ధంతి సభ కృష్ణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కే ఉమర్ మాట్లాడుతూ ప్రజల కోసం ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న పూనం లింగన్నను పోలీసులు పట్టుకొని కాల్చి చంపి బూటకపు ఎన్కౌంటర్ కథలు చెప్పారనిఆరోపించారు. లింగన్న నిత్యం ప్రజల పక్షాన పనిచేస్తూ పోడు భూముల రక్షణ, ఆదివాసీల హక్కుల కోసం అలుపెలుపు ఎరగని పోరాటాలు చేశారన్నారు. కొత్తగూడెం జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ఉద్యమ ప్రాంతాల్లో తిరిగి ప్రజల్ని చైతన్యవంతం చేస్తూ విప్లవ బాటలో నడిచారని, కసాయి పాసిస్తూ ప్రభుత్వం లింగన్నను దారుణంగా హత్య చేశారని ప్రజల మనిషిని హత్య చేస్తే ప్రజలే ఈ రాజ్యంపై తిరగబడ్డారని నిత్యం ఆదివాసీల పక్షాన పని చేస్తున్న నాయకుడిని అన్యాయంగా కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేసారు. లింగన్న ఆశయాలను సాధించాలని ఆయన బాటలో న్యూ డెమోక్రసీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల నాయకులు వంకా సురేష్, దొబ్బ వెంకటేశ్వర్లు, మడి చంద్రం, బత్తుల నాగరాజ్, వెంకటేశ్వర్లు, సున్నం జయకుమార్, కొర్రి వీరస్వామి, మడివి శీను, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు తక్షణమే అమలు చేయాలి






**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) –** సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు తక్షణమే అమలు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. గురువారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ సిఎస్‌పిలో పిట్ సెక్రెటరీ నర్సింగరావు అధ్యక్షతన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి, వేజ్ బోర్డు సభ్యులు పి.మాధవ నాయక్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు టీఎస్. పవన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ యూనియన్‌లో నూతనంగా చేరిన రాజేష్, గుమ్మడి కృష్ణమూర్తిలకు హార్దిక స్వాగతం తెలిపారు. అనంతరం మాధవ నాయక్ మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో అమలులో ఉన్న హైపవర్ కమిటీ వేతనాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కోల్ ఇండియాలో అన్‌స్కిల్డ్ కార్మికుడికి రూ. 1285, సెమిస్కిల్డ్‌కు రూ. 1317, స్కిల్డ్ కార్మికుడికి రూ. 1383 చొప్పున రోజువారీ వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. కాని తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం రూ. 480 మాత్రమే చెల్లించడమన్నది గంభీరమైన శ్రమదోపిడీని సూచిస్తోందని విమర్శించారు. గత 12 ఏళ్లుగా కనీస వేతనాల చట్టానికి సవరణ జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని, ఇది 1975 నాటికి పరిశ్రమల జాతీయాకరణకు ముందు జరిగిన శ్రమదోపిడీని తలపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు కూడా సంస్థ ఉత్పత్తి, లాభాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్నందున, వార్షిక బోనస్,కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు,వార్షిక సెలవులు,గ్రాచ్యుటీ,ఇతర సామాజిక భద్రతల విధానాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను మరమ్మతులు చేసి, అవి ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో మొగిలిపాక రవి, ఉట్ల గణేష్, సంగం చంద్ర, రాజమౌళి, అలీ ప్రకాష్, శ్యామ్లాల్, ఇనపనూరి నాగేశ్వరరావు, రాకేష్, సింగారి శ్రీనివాస్, వీరవసంత్, కొండేటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీవీకే 5 గనిలో పదవి విరమణ సన్మాన కార్యక్రమం

**కొత్తగూడెం సింగరేణి , సూర్య(మేజర్ న్యూస్) –** కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 మైన్ లో ఉద్యోగులు సిలివెరి రామస్వామి, పోషయ్య గురువారం పదవి విరమణ సన్మాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్, ఐఎన్ టీయూసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలను ఉద్దేశించి రజాక్ మాట్లాడుతూ రామస్వామి, పోశం ఇద్దరు ఉద్యోగులు కంపెనీలో గత 38 సంవత్సరాలు ఎలాంటి రిమార్క్ లేకుండా సర్వీస్ పూర్తి చేయడం గొప్ప విషయమన్నారు.వారు ఇద్దరు తమ విధి నిర్వహణలో క్రమశిక్షణతో అధికారులు సూపర్ వైజర్ల సూచనలను పాటిస్తూ విధులు నిర్వహించారని కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం వారి జీవితం ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో గడపాలని కోరినారు. రామస్వామికి, పోశం కి ఐఎన్ టీయూసి తరపున పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, వల్లలా సాంబమూర్తి, వై శంకర్, సీతారాం, వీరన్న, ఘన్ శ్యామ్, కొమ్ము సాంబయ్య, హుస్సేన్, రోహిత్, సారయ్య,ఎన్ శంకర్, బాలు, యూనియన్ ల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండల బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు చావా రామారావు కాంగ్రెస్ లో చేరిక**

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న చావా**





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు మండల బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చావా వెంకట రామారావు ఊహించని విధంగా కాంగ్రెస్ పార్టీలో చేరి షాక్ ఇచ్చారు. జూలూరుపాడు మండల పర్యటనలో భాగంగా కాకర్ల గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో చావా వెంకట రామారావు సుమారు 90 కుటుంబాలతో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన చావా వెంకట రామారావు కు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు మండల బిఆర్ఎస్ పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది.మండలంలోని మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న కాకర్ల లొ బిఆర్ఎస్ పార్టీ దాదాపుగా ఖాళీ అయింది.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చావా వెంకట రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, ఓబిసి భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, సొసైటీ చైర్మన్ చీమలపాటి భిక్షం,కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్యాల నాగేశ్వరరావు, లేళ్ల గోపాల్ రెడ్డి, కంచర్ల హరీష్ కుమార్, అల్లాడి లింగారావు,ముత్తినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ రావు మృతికి నివాళులర్పించిన మాజీ కౌన్సిలర్ బాదావత్ సరోజా-రాంజీ దంపతులు



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** పట్టణంలోని వినోబాకాలనీకి చెందిన ఇల్లందు మున్సిపల్ కార్మికుడు దేవులపల్లి మోహన్ రావు అనారోగ్యరీత్య గురువారం ఉదయం మృతిచెందడం జరిగింది. మరణవార్త విషయం తెలుసుకున్న ఇల్లందు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాదావత్ సరోజ–రాంజీ దంపతులు వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. మున్సిపల్ కార్మికుడిగా మోహనరావు అంకితభావంతో పనిచేసేవారన్నారు. అనంతరం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బాదావత్ సరోజా–రాంజీ దంపతులతో పాటు 19వ వార్డుప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎస్, సాబీర్ పాషాకు ఘన సన్మానం



లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) – భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ఎస్కే సాబీర్ షాషా 3వ సారి ఏకగ్రీవ ఎన్నికయ్యారు. ఈ క్రమంలో గురువారం డాక్టర్ ఖలీల్, డాక్టర్ ఖాదర్‌లు సాబీర్ షాషా ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ వసీం, రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, నవ భూమి జర్నలిస్ట్ ఎంఏ వహాబ్, తదితరులు పాల్గొన్నారు.


# మోదుగు రాజయ్యను పరామర్శించిన బీఆర్ఎస్ నేత లకావత్ గిరిబాబు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) జూలూరుపాడు గ్రామానికి చెందిన మోదుగు రాజయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మం లోని ఓ ఆసుపత్రిలో కిచ్చ పొందుతున్నారు. రాజయ్య అనారోగ్యానికి గురయ్యారన్న సమాచారం తెలిసిన వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు ఆసుపత్రికి వెళ్లి రాజయ్యను పరామర్శిం చారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వారి కుమారులు మోదుగు ఆదమ్,ప్రభాకర్ లను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యం నుంచి రాజయ్య త్వరగా కోలుకోవాలని గిరిబాబు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు చాపలమడుగు రామ్మూర్తి, లకావత్ హేమ్లా, బీఆర్ఎస్ మండల నాయకులు భూక్యా దేవిలాల్ నాయక్,తాళ్లూరి రామారావు, పురస్తపురపు రామకృష్ణ,పోతురాజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ నెల కల్లా 122 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం పూర్తి కావాలి





## జియో థర్మల్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ లఏర్పాటుపై ప్రణాళికలు సిద్ధం చేయండి

## సింగరేణి వ్యాపార విస్తరణ చర్యల సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 122 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ల పనులు వచ్చే అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయాలని, టెండర్ పనులు ఖరారైన మరో 137 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం వెంటనే ప్రారంభించి ఏడాదిలోగా పూర్తిచేయాలని, తద్వారా మొత్తం 504 మెగావాట్ల సోలార్ సామర్థ్యం సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ అధికారులను ఆదేశించారు.గురువారం సింగరేణి భవన్ లో ఆయన సింగరేణి చేపట్టిన సోలార్ పవర్ మరియు ఇతర వ్యాపార విస్తరణ చర్యలపైన లోతుగా సమీక్షించారు. సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో అలసత్వాన్ని సహించేది లేదని, పనులు నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని, లేనట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏజెన్సీలను, పర్యవేక్షక అధికారులను ఆయన హెచ్చరించారు. సింగరేణి సంస్థ రామగుండంలో చేపట్టనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటుకు గల అవకాశాలపై సానుకూల నివేదిక వచ్చిన నేపథ్యంలో, ప్లాంటు నిర్మాణానికి సంబంధించి అన్ని రకాల చర్యలు అతివేగంగా పూర్తి చేయాలని కోరారు. ఈ ప్లాంట్ పూర్తయితే రోజుకు 5 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని, తద్వారా సింగరేణి సంస్థకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పెద్ద ఎత్తున జియో థర్మల్ విద్యుత్తుకు మణుగూరు ప్రాంతంలో అవకాశం ఉందని నివేదికలు తెలుపుతున్నాయని, ఓఎన్జీసితో కలిసి ఇక్కడ అతి పెద్ద ప్లాంట్ ఏర్పాటుకు ఇప్పటికే చర్చలు నడుస్తున్న నేపథ్యంలో, ఉమ్మడిగా ప్లాంట్ ఏర్పాటుకు తక్షణమే సన్నాహాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఓపెన్ కాస్ట్ గనుల దంపులపైన పవన విద్యుత్తు కేంద్రాల ఏర్పాటుకు అధ్యయనం త్వరగా పూర్తిచేయాలన్నారు. అలాగే మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనితో పాటు ఇతర ఓపెన్ కాస్ట్ గనుల్లో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలపై కూడా అధ్యయనం జరపాలని, నివేదికలు వెంటవెంటనే రూపొందించాలని, దీనికోసం అధికారులు ప్రత్యేక దృష్టితో, అంకితభావంతో పనిచేయాలని మరోసారి తెలియజేశారు. రాజస్థాన్ రాష్ట్రంలో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ వారితో కలిసి అక్కడ 1,500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఇప్పటికే ఒప్పందం కుదిరిన నేపథ్యంలో త్వరలోనే ఒక ఉన్నత స్థాయి అధికారుల బృందం అక్కడికి వెళ్ళనున్నదని తెలిపారు. ఏమైనప్పటికీ పనుల పట్ల అలసత్వం పనికిరాదని, చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్.వి.సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, జీఎం (సిడిఎన్) ఎస్డీఎం సుభాని, జీఎం (సి.పి.పి.) ఎ.మనోహర్. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిరంజీవులు, పవర్ ప్రాజెక్ట్స్ శాఖ అధిపతి విశ్వనాథరాజు ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీ లో సీటును దక్కించుకున్న ఇర్పా కావ్యాను సన్మానించిన మాజీ జెడ్పిటిసి పైడి

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) మండల పరిధిలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత నూటికి నూరు శాతం సాధించి బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు దక్కించుకున్న మండలంలోని సుధా పల్లి గ్రామానికి చెందిన ఇర్పా కావ్యాను ఖమ్మం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా విద్యార్థినికి, 1,116 రూపాయలను బహుకరించారు ఈ క్రమంలోనే ఆయన మాట్లాడుతూ చదువులలో రాణిస్తున్న కావ్యకు చదువులకు సంబంధించి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు విద్యలో కావ్యను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థిని చదువులలో రాణించి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన



కోరారు ఈ దిశలోనే విద్యార్థినిని ట్రిబుల్ ఐటీ దశకు చేర్చిన పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు విద్యార్థినిని అభినందించిన వారిలో సీనియర్ నాయకులు నల్లగండ్ల సత్యనారాయణ, మాల మహానాడు సంఘం నాయకులు బొజ్జా రమేష్,